జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*








సంపుటి 4 సంచిక 73 | హైదరాబాద్, జనవరి 01 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


## ఆరోగ్య కార్యకర్తలందరికీ..

# 2020 సంవత్సరం అంకితం

### ప్రధాని మోడీ

కరోనా మహమ్మారి దేశంలో విజృంభిస్తూనే ఉంది. కరోనా తో పాటుగా కొత్తగా వెలుగులోకి వచ్చిన కొత్త కొరోనా స్ట్రెయిన్ వైరస్ తో ఆందోళన మరింత పెరిగింది. ఇక కరోనా ను అంతం చేసే వ్యాక్సిన్ కోసం అందరూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అతి త్వరలోనే మనదేశంలో కూడా వ్యాక్సినేషన్ ప్రారంభం కాబోతుంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ మరో పిలుపునిచ్చారు. కరోనాపై సమిష్టిగా ఎలాగైతే పోరాడామో అదే ఐకమత్యాన్ని వ్యాక్సినేషన్ విషయంలో కూడా చూపాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ రోజు గుజరాత్ లోని రాజ్ కోట్ లో ఏయిమ్స్ కి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. దేశంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరో అడుగు పడిందని ఆనందం వ్యక్తం చేశారు. 2020 సంవత్సరానికి నూతన ఆరోగ్య మౌలిక సదుపాయాలతో వీడ్కోలు పలకాలని ఈ సంవత్సరం మనం ఎంత ఇబ్బందిపడ్డామన్నది ఈ మౌలిక సదుపాయాలే చూపిస్తున్నాయని అన్నారు. ప్రజల సంరక్షణార్థమై ఈమధ్య కాలంలో ఆరోగ్యపరంగా చాలా రకాలైన సౌకర్యాలు వచ్చాయని ఆరోగ్యపరమైన ప్రభుత్వ పథకాల విషయంలోనూ చాలా చైతన్యవంతులయ్యారని ప్రధాని మోదీ తెలిపారు. భవిష్యత్తులో ఆరోగ్యం విషయంలో భారత్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. ఈ మేరకు అవసరమైన ఆలోచనలను స్వీకరించడానికి కానీ ఇవ్వడానికి కానీ సిద్ధంగా ఉన్నామని అన్నారు. దేశం మొత్తాన్ని



సురక్షితంగా ఉంచడానికి కష్టపడ్డ ఆరోగ్య కార్యకర్తలందరికీ 2020 సంవత్సరం అంకితం చేస్తున్నట్లుగా ప్రధాని మోదీ ప్రకటించారు.

## దేశ ప్రజలకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



న్యూఢిల్లీ,డిసెంబర్ 15, ప్రజా పాలన నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం, ప్రేమ, కరుణ, సహనంతో కూడిన సమాజం కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కొత్త ఏడాది కొత్త ప్రారంభానికి అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్న రాష్ట్రపతి.. వ్యక్తిగత, సమైక్య అభివృద్ధికి సంకల్పం చేయాలన్నారు. కొవిడ్-19 లాంటి కష్టసమయంలో అందరం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.మన సాంస్కృతిక విలువలు, భిన్నత్వంలో ఏకత్వాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన సమయం కూడా ఇదేనని రాష్ట్రపతి పేర్కొన్నారు. అందరూ సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించిన కోవింద్.. దేశ పురోగతి ఉమ్మడి లక్ష్యాన్ని సాధించేందుకు నూతన శక్తితో ముందుకు సాగాలని కోరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలకు, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరోనా వలన నుమాయిష్‌ను వాయిదా వేస్తున్నాం

సెంట్రల్ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్తున్నాం

మార్చి, ఏప్రిల్ నెలల్లో ప్రదర్శనను ప్రారంభించే అవకాశం ఉంది

మీడియా సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్




వివరాలు 2లో..


# మరింత మెరుగ్గా ధరణి పోర్టల్:కేసీఆర్



హైదరాబాద్,డిసెంబర్ 15, ప్రజాపాలన : ధరణి పోర్టల్‌లో మరిన్ని ఆప్షన్లు పెట్టి, మరింత మెరుగు పరుస్తున్నట్లు సీఎం కేసీఆర్ వెల్లడించారు. ధరణి పోర్టల్ నిర్వహణ, ఇంకా మెరుగు పర్చాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం ప్రగతి భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస యాదవ్, సీఎస్ సోమేశ్ కుమార్, సీఎంవో ముఖ్య కార్యదర్శులు నర్సింగ్ రావు, శేషాద్రి, కార్యదర్శి స్మితా సభర్వాల్, మీ సేవ సీఈవో వెంకటేశ్వర్ రావు, రెవెన్యూ వ్యవహారాల నిపుణులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు రామయ్య, సుందర్ అబ్నార్, రఫత్ అలీ, కలెక్టర్లు వెంకట్రాం రెడ్డి, హనుమంతరావు, ప్రశాంత్ పాటిల్, నారాయణరెడ్డి, శశాంక్, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, మర్రి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దనే ఉద్దేశ్యంతో తెచ్చిన ధరణి పోర్టల్ ఆశించిన ఫలితాలు సాధిస్తున్నదని తెలిపారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, ఎవరి వద్దా పైరవీ చేసుకోవాల్సిన దుస్థితి లేకుండా నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు నెలల వ్యవధిలోనే లక్షా 6 వేల మంది ధరణి ద్వారా స్లాట్ బుక్ చేసుకోగా వీరిలో 80 వేల మంది రిజిస్ట్రేషన్ కూడా పూర్తి చేసుకున్నారని సీఎం చెప్పారు.

# ఎల్లుండి నుంచి దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ డ్రై రన్..




హైదరాబాద్,డిసెంబర్ 15, ప్రజాపాలన : దేశవ్యాప్తంగా జనవరి రెండవ తేదీ నుంచి వ్యాక్సిన్ డ్రై రన్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. కోవిడ్ టీకాలను పంపిణీ చేసేందుకు ఈ డ్రైన్ ఏర్పాటు చేసినట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎంపిక చేసిన ప్రదేశాల్లో ఈ డ్రై రన్ నిర్వహించనున్నారు. త్వరలోనే కోవిడ్ టీకా పంపిణీ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఇవాళ ప్రధాని మోదీ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డ్రై రన్ చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు కోవిడ్ టీకాకు భారత ప్రభుత్వం ఆమోదం తెలిపే ఛాన్సు కూడా ఉన్నది. దేశంలో వ్యాక్సినేషన్ కోసం డ్రై రన్‌ను ఏర్పాటు చేయడం ఇది రెండవ సారి అవుతుంది. ఈనెల 28, 29 తేదీల్లో నాలుగు రాష్ట్రాల్లో డ్రై రన్ ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ చెప్పింది.

వ్యాక్సిన్ రోలౌట్..

వ్యాక్సినేషన్ లక్ష్యాలను అందుకునేందుకు అన్ని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు సిద్ధంగా ఉండాలని తన ఆదేశాల్లో కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. టీకా పంపిణీ అంశంపై కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషన్ ఇవాళ ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శులు కూడా ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు అయ్యారు. జనవరి రెండవ తేదీన అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు డ్రైన్ రన్ నిర్వహిస్తాయని, ఆయా రాష్ట్రాల రాజధానుల్లో కనీసం మూడు ప్రాంతాల్లో ఈ డ్రైన్ నిర్వహించనున్నట్లు కేంద్రం పేర్కొన్నది. కొన్ని రాష్ట్రాల్లో జిల్లా కేంద్రాల్లోనూ టీకా పంపిణీ చేయనున్నారు.

డమ్మీ వ్యాక్సిన్

డ్రై రన్‌లో భాగంగా డమ్మీ కరోనా వ్యాక్సిన్ ఇవ్వనున్నారు. పంపిణీ కార్యక్రమంలో ఎదురయ్యే లోపాలను అధిగమించేందుకు ఈ ప్రక్రియ తోడ్పడనున్నది. రెండు రోజుల పాటు జరిగిన మాక్‌డ్రిల్‌లో టీకా పంపిణీకి ఇండియా సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందని కేంద్ర ఆరోగ్య శాఖ చెప్పింది. కోవిడ్ వ్యాక్సిన్ పంపిణీ కోసం అమలులో ఉన్న విధానాల పట్ల నాలుగు రాష్ట్రాలు సంతృప్తిని వ్యక్తం చేశాయి. నూతన సంవత్సరం సందర్భంగా కోవిడ్ టీకాను ఆవిష్కరించే అవకాశం ఉన్న దృష్ట్యా.. దేశవ్యాప్తంగా డ్రై రన్ నిర్వహించనున్నారు.


మిగతా 2లో..


## న్యూ ఇయర్ వేడుకలకు షాక్ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు



హైదరాబాద్,డిసెంబర్ 15, ప్రజా పాలన :నూతన సంవత్సర వేడుకలను తెలంగాణ రాష్ట్రం లో ఎందుకు బ్యాన్ చేయలేదన్న హైకోర్టు.... మీడియా లో వచ్చిన కథనాలను చూసి సుమోటో గా విచారించిన హైకోర్టు..ఒక వైపు డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ కొత్త వైరస్ మోర్ డేంజర్ అంటుంటే వేడుకలకు ఎలా అనుమతి ఇచ్చారన్న హైకోర్టు..న్యూ ఇయర్ వేడుకలకు పబ్ లు బార్ లు విచ్చలవిడిగా ఓపెన్ చేసి ఎం చేయలనుకుంటున్నారన్న హైకోర్టు. రాజస్థాన్, మహారాష్ట్ర లో వేడుకలు ఇప్పటికే బ్యాన్ చేశారన్న హైకోర్టు. ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం గా వ్యవహరిస్తోందన్న హైకోర్టు.. కరోనా దృష్టిలో ఉంచుకుని వేడుకలు జరపొద్దన్ని ప్రజలకు సూచించామని కోర్టుకు తెలిపిన ప్రభుత్వం. ప్రభుత్వం ఈరోజు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు. భౌతిక దూరం, మాస్క్ లు తప్పకుండా వినియోగించాలన్న హైకోర్టు.. వేడుకలకు సంబంధించిన పూర్తి నివేదిక జనవరి 7 న సమర్పించాలన్న హైకోర్టు.







# టి ఆర్ ఎస్ నుండి టిడిపి లో చేరిన యూత్:సంజయ్ కుమార్





మందమర్రి డిసెంబర్ 31 ప్రజాపాలన: మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలోని యువకులు పెద్దఎత్తున టీఆర్ ఎస్ పార్టీ నుండి టిడిపి పార్టీలో చేరినట్లుగా యాపల్ ఏరియాలో చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అద్యక్ష్యుడు సంయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాను ఇక్కడి ప్రజలకు చిరపరిచయుడు కావడం, టిడిపి పార్టీలో ఎంతో కాలంగా పనిచేస్తు ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ వారివెంట ఉంటు వారిని తన ధైన శైలిలో ఆదుకొవడాన్ని గమనించిన మందమర్రి మండల ప్రజలు నన్ను అభిమానించి నాకు మద్దతు పలుకుతున్నారని, పార్టీ పరంగా కాకున్నా ఆపదలో ఉన్న వారిని ఆదుకొనే ఒక వ్యక్తి నన్ను గుర్తించి తెలుగు దేశం పార్టీలో ఉన్న తనకు మద్దతు పలికి వారందరు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలొ చేరడం నాకు సంతోషాన్ని కలిగించిందని ఆయన అన్నారు. జనవరి 31 నాడు సిద్దనూలు రాజేష్ ఆద్వర్యంలో 150మంది యువకులు టిడిపి పార్టీలో చేరడం తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. టి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి వెూసం చేసిందని గత 7 సంవత్సరాలుగా తెలంగాణలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని ఆయన అన్నారు. సింగరేణి ని ప్రవేటు పరంచేస్తు నిర్ణయాలు తీసుకొని నిరుద్యోగుల కు మరింత అన్యాయం చేస్తుందని అన్నారు. చెన్నూర్ నియోజక వర్గం ఎంఎల్ ఏ బాల్కాసుమన్ స్థానికంగా ఉ ండకుండా నిత్యం హైదరాబాద్ లో ఉంటూ స్థానిక సమస్యలు పట్టించుకోవడం లేదని నేటి వరకు ఏ పనులు చేయలేదని ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగ కల్పన చేయలేదని మండల అభివృద్దికి ఒక్క పనిచేయలేదని ఆయన అన్నారు. మందమర్రి మున్సిపాలిటీ ఎన్నికలు ఏమైపోయాయని ఆ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించే వ్యక్తి లేక ఎందుకు బాల్కానుమన్ ను గెలిపించుకున్నామా అని ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం బాల్కా సుమన్ ప్రజలను పట్టించుకోకుండా హైదరాబాద్ లో ఉన్నాడని ఆయన అన్నారు. దీనితో మందమర్రి మండల ప్రజలకు టి ఆర్ ఎస్ ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లిందని దీనితో తెలుగుదేశం పార్టీ లో చేరుతున్నారని ఎల్లప్పుడు తోడుగా నీడగా ఉండే పెద్దపల్లి పార్లమెంట్ అద్యక్ష్యుడు బి సంజయ్ కుమార్ కు మద్దతు పలుకుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీషా, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుగుణ, జక్కుల సమ్మయ్య, టిడిపి టౌన్ అద్యక్ష్యులు వాసాల సాగర్, జిల్లా అద్యక్ష్యుడు తెలుగు యువత మీనాక్షి, బైరాజు శ్రీనివాస్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, రవి తిరుపతి, బుచ్చన్న, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలకు కాలం చెల్లింది

**– ప్రజా ఉద్యమంగా మారక ముందే సమస్య పరిష్కారం చేయాలి**
**–సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పాలన : దీక్షలో సీపీఎం, సీపీఐ, (చంద్రన్న, రాయల), కాంగ్రెస్, %ఐజీూ% నేతలు గుమ్మడి నరసయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, జలీల్, గుతుల సత్యనారయణ, కండగట్లా సురేందర్, నభి, తదితరులు దీక్షలో కూర్చున్నారు. 18 వ రోజు దీక్షలు ప్రారంభం చేసిన సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు శిబిరంలో దీక్షలు ప్రారంభం చేసి, సభలో మాట్లాడుతు మోడీకి ముచ్చెమటలు పట్టించిన రైతులకు అభినందనలు తెలిపారు. రైతాంగ పోరాటానికి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన రైతుల పోరాటం దేశానికి ఆదర్శమని అన్నారు. రైతుల పోరాటాన్ని అపహస్యం చేస్తున్న బిజెపి విధానాలను తిప్పి కొట్టాలి అన్నారు. రోజు రోజుకు ఉద్యమం ఉదృతం అవుతుందని, వివిధ దేశాల నుండి భారత రైతులకు అండగా నిలిచారనీ తెలిపారు. నియంతృత్వ పోకడలతో, రైతు ఉద్యమన్ని అణగదొక్కాలని చూస్తున్న బిజెపి విధానాల పై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతులు చలిలో సైతం పోరాటం చేస్తున్న తీరు, ప్రజా ఉద్యమాన్ని వేడెక్కిస్తున్నారని అన్నారు. మోడీకి ముచ్చెమటలు పట్టించిన రైతులకు అండగా నిలవాలి అన్నారు. . ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నేతలు జాటోత క్రిష్ణ, నలమల సత్యనారాయణ, భూక్యా రమేష్, సతీష్, నాగ భూషణం, శ్రీనివాస్ రెడ్డి, దేవి ప్రసన్న, అమర్సిం గ్, జలాల్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లుండి నుంచి దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ డ్రై రన్..

(మొదటి పేజీ తరువాయి)

న్యూ ఇయర్ వేళ టీకా మనకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉ న్నట్లు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ డాక్టర్ వీజీ సొమాని తెలిపారు.

83 కోట్ల సిరంజీలు

మరో వైపు వ్యాక్సినేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు 83 కోట్ల సిరంజీలకు ఆర్డర్ చేసింది. వీటితో పాటు అదనంగా మరో 35 కోట్ల సిరంజీల కోసం బిడ్స్ దాఖలు చేసింది. ఈ సిరంజీలను కోవిడ్ వ్యాక్సినేషన్‌కు వాడనున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పింది.

## ఐదు జిల్లాల కలెక్టర్లతో సీఎం సమావేశం

నిజామాబాద్, డిసెంబరు 31 : సీఎం కేసీఆర్ ఆధ్వ ర్యంలో ధరణిపైన ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్‌లతో సమావేశం ప్రగతిభవన్‌లో గురువారం జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ సి.నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో ధరణి పనితీరుపై పూ ర్తిస్థాయిలో చర్చ నిర్వహించారు. వ్యవసా య భూముల రిజిస్ట్రేషన్‌లో ఎదురవుతు న్న సమస్యలు, తహసీల్ కార్యాలయంలో ప్రతీరోజు ఎన్ని రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయో చర్చిం చారు. పార్ట్–బి కింద ఉన్న భూములపైన జిల్లా కలెక్టర్‌తో పాటు క రీంన గర్, నల్గొండ, సిద్దిపేట, సంగారెడ్డి క లెక్టర్లతో సీఎం చర్చించారు. పార్ట్–బి కిం ద ఉన్న దేవాదాయ, పీవోటీ, అసైన్డ్, వ క్ఫ్‌బోర్డు, అటవీ, కోర్టుల్లో కేసులు ఉన్న భూములపైన చర్చించారు. వీటితో పా టు వివాదా స్పద భూముల రిజిస్ట్రేషన్ సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ చర్చలో వివరించారు. వీటన్నింటిపైన త్వరలో ప్రభుత్వం ఒక నిర్ణ యం తీసుకోనుండడంతో కలెక్టర్లతో ఈ విషయాలపై సీఎం చర్చించారు.

## కరోనా వలన నుమాయిష్‌ను వాయిదా వేస్తున్నాం


హైదరాబాద్ : కరోనా వలన తాత్కాలికంగా నుమాయిష్‌ను వాయిదా వేస్తున్నట్లు ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు, ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. వాస్తవానికి శుక్రవారం నుంచి ప్రారంభం కావాల్సిన ఎగ్జిబిషన్‌ను మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించాలని కమిటీ సూత్రపాయంగా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అంతా సవ్యంగా జరిగితే అతి త్వరలో ఎగ్జిబిషన్ షెడ్యూల్‌ను ప్రకటిస్తామని మంత్రి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ హాల్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా జనవరి 31 వరకు కోవిడ్ నిబంధనలు అమల్లో ఉన్నాయని, దాని ప్రకారమే ఎగ్జిబిషన్ ప్లాన్‌ను నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.ప్రతి సంవత్సరంఎంతో ఘనంగా జరిగే ఈ ఎగ్జిబిషన్ ఈ ఏడాది జరగకపోవడం బాధకరమన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ నిరంతరం ప్రజలకు మేలు చేయాలని మాత్రమే ఆలోచిస్తుందన్నారు. ప్రతి ఏటా నిర్వహించేది కేవలం సోషల్ కాన్సెప్ట్ కోసమే కానీ, వ్యాపార కోణంలో ఎప్పుడూ ఆలోచించలేదన్నారు. వాస్తవంగా నుమాయిష్ అనగానే హైదరాబాద్‌లో ఉత్సాహపూరిత వాతావరణం ఉంటుందని మంత్రి గుర్తుచేశారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఈ నుమాయిష్‌ను ఒక్క సారైన సందర్శించాలని తాపత్రయం పడుతుంటారని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన ద్వారా వచ్చే డబ్బులతో సొసైటీ ఏకంగా 19 విద్యాసంస్థలను నిర్వహించి పేద విద్యార్థులకు చదువుకొనే వెసులుబాటును కల్పించడం గొప్ప విషయమని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ ప్రభా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ మంత్రిచే గంగపుత్ర క్యాలెండర్ ఆవిష్కరణ



హైదరాబాద్ ప్రజాపాలన: బోడుప్పల్ గంగపుత్ర సంఘము 2021 కాలమానికను గురువారం తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది.సంఘం అధ్యక్షుడు పాక మధుసూదన్ శాలువా, పుష్పగుచ్చం తో మంత్రిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా బోడుప్పల్ పురపాలక కార్పొరేషన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ హాజరయ్యారు.సంఘము అధ్యక్షుడు పాక మధుసూదన్ తో బాటు ప్రధాన కార్యదర్శి బంగారి కుమార స్వామి, కోశాధికారి నాగుల లింగమూర్తి,కె. జగన్నాధం, ఎన్.మనోహార్, గడప సత్యనారాయణ, ఎన్. రాజేశ్వర్,పి. మల్లేశ్వరరావు, ఆర్. బిక్షపతి, అనిల్ కుమార్,పి. బిక్షపతి, పూస యాదగిరి,ఎం. అశోక్, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తదనంతరం బోడుప్పల్ పురపాలక కార్పొరేటర్లు పోగుల నరసింహరెడ్డి, తోటకూర అజయ్ యాదవ్, గుబ్బం రమా వెంకటేష్, మహేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఓ.బి.సి. సెల్ వైస్ చైర్మన్ తోటకూర వజ్రేష్ యాదవ్, కాలనీల సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు తదితర నాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కాలమానికను అందజేశారు.


# ఉగాది లోగానే యాదాద్రి ప్రారంభం



నల్గొండ, డిసెంబర్ 31, :బ్రహ్మోత్సవాలకు ముందే యాదాద్రి ప్రధానాలయం ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫిబ్రవరిలో యాదాద్రి లక్ష్మీనారసింహుని బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈలోపు ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించాలని భావిస్తున్నారు. పది రోజుల కిందట ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అధికారులకు కొన్ని ప్రత్యేక సూచనలు చేశారు. 45 రోజుల్లో పనులన్నీ పూర్తి చేసి, ప్రధాన ఆలయం ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు జనవరి ఆఖరు లోపు పనులు పూర్తి చేసే దిశగా అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులు మొదలైనప్పటి నుంచి స్వామివారు గుట్ట దిగువన బాలాలయంలో దర్శనమిస్తున్నారు. అనుకున్నట్లు జరిగితే వచ్చే నెలాఖరులో ప్రధానాలయానికి తరలి అక్కడే భక్తజనానికి దర్శనమివ్వనున్నారు. ప్రస్తుతం ప్రధాన దేవాలయం పనులన్నీ పూర్తయ్యాయి. దిగువన చేపట్టిన అభివృద్ధి పనులు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయి. రింగురోడ్డు, కల్యాణకట్ట, గుండం, ప్రెసిడెన్షియల్ సూట్లు.. తదితర పనులు జరుగుతున్నాయి. సీఎం నిర్దేశించిన గడువులోగా ఇవి పూర్తి కావు. వీటిలో రింగురోడ్డుకు సంబంధించి.. గాలిగోపురం వద్ద అడ్డుగా ఉన్న కొన్ని ఇళ్లు తొలగించాల్సి ఉంది. అక్కడి వారికి పునరావాసం కల్పించాకే వాటిని తొలగించాలని ఆదేశాలు అందాయి. ఇక దిగువన ప్రత్యేకంగా నిర్మిస్తున్న కల్యాణకట్ట, గుండం పనులు అనుకున్న గడువులోగా పూర్తయ్యేలా లేవు. దీంతో జనవరి లోపు తాత్కాలికంగా అందుబాటులోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రెసిడెన్షియల్ సూట్లు దాదాపు సిద్ధం కానున్నాయని అధికారులు చెబుతున్నా రు. చినజీయర్‌స్వామి ఆధ్వర్యంలో మరోసారి పరిశీలించి ఆలయ ప్రారంభానికి ముహూర్తం ఖరారు చేయనున్నారు. ఇప్పటికే కొన్ని తేదీలు అనుకుంటున్నారు. వాటిల్లో ఏది ఖరారు అవుతుందనే దానిపై అధికారులకు ఇంకా స్పష్టత రాలేదు. సీఎంవో నుంచి వచ్చే సూచనల ఆధారంగా తాము ఏర్పాట్లు చేస్తామని వారు చెబుతున్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**చేవెళ్ళ ఎంపి డాక్టర్ రంజిత్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 ( ప్రజాపాలన ): చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు ఎం.పి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి గురువారం ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2020 సంవత్సరంలో ప్రతి ఒక్కరం చేదు అనుభవాలను ఎదుర్కొన్నాం. ముఖ్యంగా కరోనా మహమ్మారి వల్ల ఆరోగ్య ,ఆర్థిక పరంగా కొంత ఇబ్బందులు పడ్డాం. గత సంవత్సరంలో ఎదురైనా అనుభవాలను దృష్టిలో ఉంచుకొని 2021 నూతన సంవత్సరంలో సరైన సలహాలను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకొంటూ తాము ఆశించిన విషయాల్లో విజయం సాధించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తా. చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొంటున్న నిర్ణయాల్లో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పొంగులేటి ఆత్మీయ ఆశీర్వాదం



ఖమ్మం, డిసెంబర్ 31 ప్రజాపాలన: ఇటీవల ఒక్కటైన నూతన వధూవరులను ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ ఆశీర్వాదాన్ని అందించారు.జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన ఆర్.వి. సత్యనారాయణ రజనీ దంపతుల కుమార్తె నవ్యశ్రీ సాయికృష్ణ వివాహం డిసెంబర్ 27వ తేదీన అన్నవరంలో జరిగింది. నగర టీఆర్ఎస్ నగర నాయకులు భాస్కర్ నాయుడు ఆహ్వానం మేరకు గురువారం నూతన వధూవరుల ఇంటికి వెళ్లి పొంగులేటి వస్త్రాలను బహుకరించి దీవెనలు అందించారు. ఆయన వెంట భీమనాధుల అశోక్ రెడ్డి, తాళ్లూరి రాము తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



ఖమ్మం, డిసెంబర్ 31 ప్రజాపాలన: ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడుకు చెందిన ఇటీవల మృతిచెందిన శాబాదు రామ నర్సమ్మ కుటుంబాన్ని మాజీ ఎంపీ పరామర్శించారు. మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుమారుడు మాధవరెడ్డిని పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. పొంగులేటి వెంట టీఆర్ఎస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, కళ్లెం జాన్ రెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, గుండు శ్రీను, భీమనాధుల అశోక్ రెడ్డి, తాళ్లూరి రాము, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఖమ్మం, డిసెంబర్ 31 ప్రజాపాలన: ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.రానున్న కొత్త సంవత్సరంలో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలని, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరారు. ప్రతి ఒక్కరిలో ఉప్పొంగే ఉత్తేజం, అవధులు లేని ఉత్సహం ప్రతి ఇంటిలో సంతోషాలు ప్రతి ఒక్కరికి ఆనందం లభించాలని పొంగులేటి ఆకాంక్షించారు.

## ఎంవి.రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రజా పాలన:జిల్లా కలెక్టర్ డా ఎంవి రెడ్డి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలన్నారు. గత సంవత్సరంలో కరోనా, గోదావరి వరదలతో కొద్దిగా ఇబ్బందులు పడినప్పటికి అభివృద్ధిలో మాత్రం ఎక్కడా రాజీ లేకుండా ముందుకు పోతున్నామని, హరితహారం లో పెద్ద ఎత్తున మొక్కలు నాటామని, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి మొక్కలు నాటినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరి సహకరంతో ఈ సంవత్సరం మరింత అభివృద్ధిని సాధించి జిల్లాను అన్ని రంగాలలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ నూతన సంవత్సరం మనందరికీ సుఖ, సంతోషాలు, ఆయురారోగ్యాలను అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఠాగూర్ వర్సెస్ వీహెచ్


హైదరాబాద్, డిసెంబర్ 31, :ఒకరేమో పార్టీ ఇంఛార్జ్.. మరొకరేమో పార్టీలో సీనియర్ నేత. ఇద్దరూ ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారు. అదనుకోసం ఎదురు చూస్తున్నారు. మాణిక్యం ఠాగూర్ తెలంగాణకు కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా వచ్చినప్పటి నుంచి తనదైన మార్కు చూపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు వి.హన్మంతరావు అంటే సొంత పార్టీ నేతలే హడలిపోతారు. అలాంటి వీహెఛ్ ,ఇంచార్జ్ ఠాగూర్ మధ్య చాలారోజులుగా వార్ నడుస్తుంది. ఒక సందర్భంలో హన్మంతరావుపై వేటు వేసేవరకు సమస్యలు వెళ్లాయి. ప్రస్తుతం ఇద్దరు నాయకులు సైలెంట్‌గా ఉన్నా తెరవెనక మాత్రం గట్టి వయలెన్స్ నడుస్తుందట? ఠాగూర్ ఇంఛార్జ్‌గా వచ్చిన కొత్తలో గాంధీభవన్‌లో కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఆ తర్వాత దుబ్బాక ఎన్నికలపై మీటింగ్ జరుగుతుంటే.. హన్మంతరావు లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న ఏఐసీసీ కార్యదర్శి బోసు రాజు అడ్డుకున్నారు. మీకు సమావేశానికి ఆహ్వానం లేదని చెప్పారు. దీంతో నేను వీహెచ్ ను, రాష్ట్ర నాయకుడిని నన్ను పిలిచేది ఏంది? అని రుసరుసలాడారు. అక్కడే ఉన్న ఇంఛార్జ్ ఠాగూర్ కల్పించుకుని.. హన్మంతరావు.. మీరు గౌరవంగా ఉండాలి. మీరు గాంధీ ఫ్యామిలీకి దగ్గర అని తెలుసు.. మమ్మల్ని కూడా గాంధీ ఫ్యామిలీనే పంపింది? అని కాస్త హెచ్చరిక స్వరంతోనే చెప్పారట. దానికి నేను బీసీ లీడర్‌ను అని వీహెచ్ గద్దించడంతో.. నేనూ బీసీ నాయకుడినే అని ఠాగూర్ బదులిచ్చారట. అప్పటి నుంచి ఒకరికొకరు అదును కోసం చూసుకుంటున్నారట. ఆ మధ్య పార్టీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. పార్టీ డబ్బుల లెక్కలు చెప్పాలంటూ గూడూరుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు వీహెచ్. ఈ విషయంలో హన్మంతరావు తీరును ఠాగూర్ తప్పుపట్టారట. ఫిర్యాదు చేయడానికి నీకేం పని అని వీహెచ్ ను నిలదీశారట. ఈ ఘటనతో ఇద్దరి మధ్య వ్యవహారం మరింత జఠిలంగా మారినట్టు తెలుస్తోంది. ఈ పంచాయితీ కంటిన్యూ అవుతున్న సమయంలోనే ఠాగూర్ ప్యాకేజీ తీసుకున్నారు అని వీహెచ్ ఆరోపించడంతో సమస్య మరింత రాజుకుంది. ఈ ఆరోపణల గురించి తెలుసుకున్న ఇంఛార్జ్ సీరియస్ అయ్యారట. ఏం జరిగిందో.. ఏ సందర్భంలో వీహెచ్ ఆ కామెంట్స్ చేశారో నివేదిక ఇవ్వాలని ఏఐసీసీ కార్యదర్శి బోస్ రాజును ఆదేశించారు ఠాగూర్. క్రమశిక్షణ కమిటీ కూడా నివేదిక పంపింది. దాంతో హన్మంతరావుపై వేటు వేసేవరకు వ్యవహారం వెళ్లిందట. కానీ.. సామాజిక సమీకరణాలు.. గతంలో జరిగిన సంఘటనలను పరిగణనలోకి తీసుకుని వెనక్కి తగ్గారట. ఇప్పుడు చర్యల తీసుకుంటే సమస్య మరో మలుపు తిరుగుతుందని అంతా భావించారాట. కొందరు సీనియర్ నేతలు రంగంలోకి దిగి ఠాగూర్‌కు నచ్చజెప్పినట్టు తెలుస్తుంది. ఆపై వీహెచ్ కూడా వివరణ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. కానీ.. ఇద్దరి మధ్య వైరం కంటిన్యూ అవుతోందట. ఎక్కడ దొరుకుతారా అని ఒకరికొకరు సమయం కోసం ఎదురు చూస్తున్నారట. కాంగ్రెస్‌లో ఏదైనా సాధ్యమే. మరి.. ఈ పంచాయితీ ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# రజనీపై కమలం ప్రభావం



చెన్నై, డిసెంబర్ 31, :ఈ రైలు జీవితకాలం లేటు? రజనీకాంత్ రాజకీయ అరంగేట్రం దాదాపు ఆగిపోయినట్లే. వయసు, అవకాశాలు, అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే ఫుల్ స్టాప్ పెట్టేసినట్లే. ఇకపై తలైవా రాజకీయం పేరిట వచ్చే వార్తలు సంచలనమూ కాదు. చర్చనీయమూ కాదు. ఎందుకంటే వాటికి కాలం చెల్లింది. ప్రజల కోసం తెగువ చూపలేని హీరోగా రజనీ కాంత్ కి ఇప్పటికే ముద్ర పడిపోయింది. అతను అన్నిటికీ తెగించే నాయకుడు కాదు, ఓన్లీ సినిమా హీరో అంతే. అందరిలాగే అనారోగ్యం సహా అన్ని లెక్కలు సరిచూసుకునే మామూలు మనిషి. దక్షిణాది సూపర్ స్టార్.. భారతదేశవ్యాప్తంగా కూడా క్రేజ్ ఉన్న నటుడు రజనీ కాంత్ రాజకీయ రంగ ప్రవేశం దాదాపు అటకెక్కేసినట్లే. పార్టీ ఊపిరి పోసుకోకముందే దానికి ఆయువు తీసేశారు. ఈనెలాఖరున పార్టీ ప్రకటన, విధివిధానాలు ఉండబోతున్నాయన్న సంచలనం చల్లారిపోయింది. అబ్బే ఇప్పుడు కాదంటూ స్వయంగా అగ్రనటుడే ప్రకటించేశారు. ఇక శషభిషలు లేవు. సందేహాలు లేవు. పార్టీ వాయిదాకు చూపిన తాజా సాకు అనారోగ్యం. కరోనా విజృంభణ. 1996 నుంచి తమిళరాజకీయాల్లోకి రజనీ కాంత్ వచ్చేస్తున్నట్లుగా పెద్ద ప్రచారమే సాగింది. రెండున్నర దశాబ్దాల తర్వాత కూడా నిర్ణయం తీసుకోలేకపోయారు ఈ సూపర్ స్టార్. ఒక తరం ముగిసిపోయింది. కొత్తవారి ప్రవేశానికి ప్రస్తుతమున్నంతటి సానుకూల పరిస్థితులు గతంలో ఎన్నడూ తమిళనాడు రాజకీయాల్లో లేవు. కరుణానిధి, జయలలితల మరణం తర్వాత మార్పు కోసం ఆ రాష్ట్రం ఎదురుచూస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆకర్షణ కలిగిన నాయకుడొస్తే బాగుండునని సామాన్యుడు సైతం కోరుకుంటున్నాడు. ఈసారి రజనీ కాంత్ తప్పించుకోలేడని అందరూ భావించారు. కానీ అనారోగ్యమనే దేవుడు ఈ పెను ఉపద్రవం నుంచి ఆయనను తప్పించేశాడు. అనిశ్చితంగా , భీరువుగా ఇప్పటికే అపప్రధ మూటగట్టుకున్న రజనీ కాంత్ తన ఆలోచనలను మూటగట్టేశారు. మొదట్నుంచీ రజనీకాంత్ కు రాజకీయాలపై స్పష్టత లేదు. ఏదో ఆవేశంలో ప్రకటనలు చేయడం, తన అభిమానుల్లో ఆశలు రేకెత్తించడం సాగిస్తూ వచ్చారు. అప్పుడప్పుడూ తానున్నానంటూ ఏదో ఒక పార్టీకి వ్యతిరేకంగానో, మద్దతుగానో పరోక్షంగా సంకేతాలు పంపుతూ వచ్చేవారు. కరుణానిధి, జయలలిత రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న దశలో తాను కూడా బరిలోకి దిగితే పరాభవం తప్పదేమోననే సందేహాలు రజనీకాంత్ ను వెన్నాడాయి. పాలిటిక్స్ అన్న తర్వాత విజయాలు, వైఫల్యాలను తట్టుకోగల సామర్థ్యం ఉండాలి. జయలలిత,కరుణానిధి, ఎన్టీయార్ వంటి నాయకులు రాజకీయాల్లో పరాజయాలను ఎదుర్కొన్నవారే. కానీ రజనీకాంత్ కు ఆ స్థాయి మానసిక స్థైర్యం లేదనేది తమిళనాట వినవస్తున్న వాదన. శివాజీ గణేశన్, విజయకాంత్ వంటి అగ్రనటులు సైతం తమిళ రాజకీయాల్లో నిలదొక్కుకోలేక పోయారు. తాజాగా కమలహాసన్ కూడా అదే బాటలో ఉన్నారు. మళ్లీ సినీ శకానికి రాజకీయ రంగంలో ప్రాముఖ్యం పెంచాలంటే రజనీ కాంత్ రావాలని కోరుకునే వారి సంఖ్య గడచిన మూడేళ్లగా పెరుగుతూ వస్తోంది. ఏడాది కాలంగా ఈప్రచారం , డిమాండ్లు మరింత విస్తృతమయ్యాయి. సినిమాల్లో డైలాగులు చెప్పినంత సులభం కాదు, రాజకీయాలు. మానసిక ధృఢత్వమూ చాలా ముఖ్యం. ఆటుపోట్లను తట్టుకోగలగాలి. సున్నిత మనస్కుడిగా కనిపించే రజనీకాంత్ ఈరంగానికి సరిపోడనే భావన ఉంది. అయితే దానిని నేరుగా ఒప్పుకోవడానికి రజనీ కాంత్ కు , ఆయన అభిమానులకు మనస్సు ఒప్పదు. అందుకే రెండున్నర దశాబ్దాలుగా ఏదో రకంగా నిర్ణయాన్ని వాయిదా వేస్తున్నారుసినిమా రంగం నుంచి రాజకీయాల్లో ప్రవేశించి తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నాయకులున్నారు. ఉత్తరాదిని ఊపేస్తున్న సమయంలో రాజీవ్ గాంధీ చొరవతో అమితాబ్ రాజకీయాల్లో వచ్చారు. అయిదేళ్లలోనే చాపచుట్టేసి మళ్లీ సినిమాలు చేసుకోవడం మొదలుపెట్టారు. తెలుగునాట మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యానికి శ్రీకారం చుట్టి రెండేళ్లలోనే బోర్డు తిప్పేశారు. రాజకీయమంటే తెర మీద నటన కాదు. పోరాటం. ప్రత్యర్థులతో ఒకవైపు , ప్రజాసమస్యలపై మరోవైపు సమరం సాగించగల ఓపిక, సంయమనం, నైపుణ్యం ఉండాలి. అది కొరవడటంతోనే ఈ పెద్ద నాయకులు రాజకీయ తెర వెనుకకు వెళ్లిపోయారు. తెలుగులో మరికొందరు నాయకులు, నాయికలు కూడా రాజకీయాల్లో ప్రయత్నం చేశారు. కృష్ణ, కృష్ణం రాజు, జమున, జయసుధ, జయప్రద వంటివారు ఈకోవలో ఉన్నారు. పాలిటిక్స్ ను మలుపు తిప్పేంతటి విజయాలేవీ వీరి ఖాతాల్లో నమోదు కాలేదు. తాజాగా రోజా సీరియస్ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. కానీ వీరెవరూ చిరంజీవి, రజనీకాంత్ , అమితాబ్ స్థాయుల్లో ప్రభావితం చేయగల నేతలు కారు. మొత్తం పరిస్థితిని మదింపు చేసుకున్న తర్వాతనే రజనీ కాంత్ తనకెందుకు వచ్చిన రాజకీయాలనుకుంటూ సన్యాసం తీసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. వచ్చే ఏడాది తమిళనాడులో శాసనసభ ఎన్నికలు రానున్నాయి. ఇప్పటికే రజనీకాంత్ డెబ్బై ఏళ్ల వయసుకు చేరువలో ఉన్నారు. సినిమా రంగంలో సైతం ప్రస్తుతం ఆయన నంబర్ వన్ కాదు. కొత్త రక్తం వచ్చేసింది. క్రమేపీ తెరమరుగయ్యే దశకు చేరుకున్నారు. తనను ఇంతగా ఆదరించిన ప్రజల రుణం తీర్చుకోవాలంటే స్వచ్ఛమైన రాజకీయాలను రుచి చూపించాలంటే రజనీ కాంత్ కి ఇదే చివరి చాన్సు. మార్పు తెస్తాం. మార్పు వస్తోంది. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? అంటూ కొంతకాలంగా తమిళనాట సూపర్ స్టార్ అభిమానులు హడావిడి చేస్తున్నారు. రజనీకాంత్ ప్రకటనతో వారి నోళ్లు మూతపడిపోయాయి. ఇప్పటి ఎన్నికలు మిస్ అయితే ఇక శాశ్వతంగా రజనీకాంత్ కు తలుపులు మూసుకుపోయినట్లే. రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ఈ సూపర్ స్టార్ తప్పించుకుంటున్నాడు. పార్టీ ప్రకటన చేయండి. వేము చూసుకుంటాం అంటూ అభిమానులు చేసిన సూచనలను సైతం తిరస్కరిస్తున్నారు. ప్రచారం చేయడానికి తనకు కుదరదు కాబట్టి పార్టీ పెట్టడం లేదంటూ డొంక తిరుగుడు సమాధానంతో అనారోగ్యం ముసుగులో దాక్కుంటున్నారని కొందరు విమర్శిస్తున్నారు. బీజేపీ తమిళనాడును పరోక్షంగా శాసిస్తోంది. డీఎంకే, ఏఐడీఎంకె ల్లో అవినీతి తారస్థాయికి చేరింది. ప్రజలకు ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. దక్షిణాదిలో తమిళనాడు పెద్ద రాష్ట్రం. ఉత్తరాది ప్రాధాన్యం ఉన్న జాతీయ పార్టీల మెడలు వంచే నాయకత్వం ప్రస్తుతం దక్షిణభారతంలో ఎక్కడా కనిపించడం లేదు. రజనీ కాంత్ వంటి ప్రజాదరణ కలిగిన నాయకుడు రాజకీయాల్లో ఉంటే జాతీయ నాయకత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటుంది. అందుకోసమైనా రజనీ కాంత్ రాజకీయాల్లోకి రావాలని చాలా మంది కోరుకున్నారు. ఆశలు అడియాసలయ్యాయి. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అంటూ తలైవా ఫ్యాన్స్ లేవనెత్తిన నినాదం ఒక ప్రశ్నగా వారివైపు ఉరుమురిమి చూస్తోంది.

## కరోనాతో సహజీవనం తప్పదా..?



న్యూఢిల్లీ, డిసెంబర్ 31, :కరోనా వైరస్ తగ్గుముఖం పడుతున్న సమయంలో కొత్త కరోనా వైరస్ ఆందోళన కల్గిస్తుంది. యూకేలో ఇది ప్రారంభమయింది. ఇప్పటికే కొన్ని దేశాలు లాక్ డౌన్ దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటికే అన్ని ప్రపంచ దేశాలు దాదాపు తొమ్మిది నెలలుగా కరోనా వైరస్ తో ఇబ్బంది పడుతున్నాయి. అన్ని దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. ఇప్పుడిప్పుడే లాక్ డౌన్ లో మినహాయింపులు ఇచ్చి సాధారణ జీవనం ప్రారంభమవుతున్న సమయంలో మళ్లీ కొత్త వైరస్ దేశాలను వణికిస్తుంది. అగ్రరాజ్యం అమెరికాలో 1.87 కోట్ల మంది కరోనా వైరస్ బారిన పడ్డారు. భారత్ లోనూ ఈ సంఖ్య కోటి లక్షన్నరకు చేరుకుంది. భారత్ లోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాయి. భారత్ లో వ్యాక్సిన్ పంపిణీకి రెడీ అవుతున్నారు. వ్యాక్సిన్ పంపిణీకి ముందే కొత్త రకం వైరస్ వస్తుండటంతో మరోసారి లాక్ డౌన్ తప్పదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కరోనా తగ్గిందని ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించకుండా బయటకు వస్తున్నారు. ఇప్పటికే కొత్త కరోనా వైరస్ తో స్పెయిన్ వచ్చే ఏడాది మార్చి వరకు అత్యవసర పరిస్థితిని విధించింది. యునైటెడ్ కింగ్ డమ్ ఒక నెల పాటు లాక్ డౌన్ ను విధించింది. ఫ్రాన్స్ రెండు వారాలు, జర్మనీ నాలుగు వారాలు లాక్ డౌన్ ను విధించాయి. ఇప్పటికే బ్రిటన్ నుంచి భారత్ కు వచ్చిన వారిలో ఐదుగురికి పాజిటివ్ గా తేలడంతో ఆందోళన మొదలయింది. యూకే నుంచి వచ్చే విమానాలను భారత ప్రభుత్వం రద్దు చేసింది. కరోనా వైరస్ కారణంగా ఇప్పటికే లక్షల సంఖ్యలో ఉపాధిని కోల్పోయారు. మూడు నెలల పాటు ఇంటికే పరిమితం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా వరస పండగలు కూడా ఉండటంతో కొత్త కరోనా వైరస్ పై ప్రభుత్వాల్లోనూ ఆందోళన మొదలయింది. మహారాష్ట్రలో ఇప్పటికే అర్బన్ ప్రాంతాల్లో నైట్ కర్ఫ్యూను విధించారు. ఏదో ఒక వైరస్ తో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక బతకడం కష్టమేనన్న ఆందోళన మొదలయింది. జీవితాంతం హోం ఐసొలేషన్ లోనే ఉండాలా? అన్న చర్చ సామాన్య ప్రజల్లోనూ జరుగుతుండటం విశేషం. వైద్య నిపుణులు కూడా మరో రెండేళ్ల పాటు వైరస్ ప్రభావం ఉంటుందని, అప్పటి వరకూ ప్రజలు మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం తప్పనిసరి అని సూచిస్తున్నారు

## విదేశీ మద్యానికి మోజు

వరంగల్, డిసెంబర్ 31, :జిల్లాలో విదేశీ మద్యం విక్రయాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడు నెలల్లో ఈ ఫారెన్ స్కాచ్ అమ్మకాలు సుమారు పది నుంచి 20 శాతం పెరిగినట్లు ఆబ్కారీశాఖ గణాంకాలు పేర్కొంటున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జిల్లాలో 90 కేసుల విదేశీ మద్యం అమ్మకాలు జరగగా, అది అక్టోబర్ మాసాంతానికి 110 కేసులకు పెరిగింది. గత నెల నవంబర్ మాసానికి ఏకంగా 122 కేసుల విదేశీ మద్యం అమ్ముడు పోయినట్లు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. గతంలో ఒకటీ, రెండు మద్యం షాపుల నుంచి మాత్రమే ఫారెన్ లిక్కర్ ఇండెంట్ ఉండేదని, అది కూడా ప్రతి నెలా ఉండేది కాదని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు మాత్రం ప్రతి నెలా ఈ ఫారెన్ లిక్కర్ ఇండెంట్ ఉంటోందని మామ్నూర్‌లోని ఐఎంఎల్ డిపో మెనేజర్ జె.వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ ఫారెన్ లిక్కర్ ఫుల్ బాటిల్ ధర రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతం తమ డిపోలో సుమారు 54 బ్రాండ్ల విదేశీ మద్యం నిల్వలున్నాయని, సుమారు 30 బ్రాండ్లే ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నాయని డిపో అధికారులు తెలిపారు. దేశీయ మద్యం కంపెనీలే ఇతర దేశాల్లో ఉత్పత్తి చేసిన మద్యాన్ని దిగుమతి చేసుకుని ఐఎంఎల్ డిపోలకు సరఫరా చేస్తున్నాయని వారు చెబుతున్నారు. ఉపాధి కోసం జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు అధికంగా వెళ్లారు. వారు తిరిగి వచ్చే సమయంలో అక్కడి నుంచి ఒకటీ, రెండు మద్యం బాటిళ్లు తెచ్చేవారు. ఈ విదేశీ మద్యాన్ని బంధువులు, అత్యంత సన్నిహితులతో మాత్రమే సేవించే వా రు. ఇలా విదేశాల నుంచి వచ్చిన వారి వద్ద మాత్రమే గతంలో ఫారెన్ 'సరుకు' ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారి పోయింది. ఆ విదేశీ బ్రాండ్లన్నీ జిల్లా లోని వైన్సుల్లో అందుబాటులో ఉంటున్నాయి. దీంతో ఫారెన్ స్కాచ్ వినియోగదారులు పెరగడానికి కారణమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.




ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 01, జనవరి 2020


# ప్రపంచమా, సందేశం అందిందా?

మిరుమిట్లు గొలిపే అభివృద్ధి ఎవరి స్వేదఫలితమో, అంతిమ పరిశీలనలో, కాలపరీక్షలో పనిచోటు కంటె ఉనికిపట్టే ఎంత ముఖ్యమో ఈ మహా వలసలు నిరూపించాయి. ఈ ఎడతెగని ఊరేగింపులకు దారుల పొడువునా సాటి మనుషులు, మేటి మనుషులు ఆశ్రయమిచ్చారు, ఆహారమిచ్చారు, ఆదరణ చూపారు. ఎవరు రిక్తహస్తాలను ప్రదర్శించారో ఎవరు వాస్తవికతకు కళ్లు మూసుకున్నారో చరిత్రలో నమోదయింది. కొందరికి 2020 కూడా అన్ని సంవత్సరాల లాంటిదే. మరి కొందరు 2020 మనిషికి ఒక సందేశం ఇవ్వడానికి వచ్చిందని, పాఠం చెబుతున్నదని దాన్ని గ్రహించకపోతే ప్రమాదమని హెచ్చరిక చేస్తున్నారు. దురాశ, ప్రలోభం, ప్రకృతి విధ్వంసం, లుప్తమవుతున్న మానవీయ అనుబంధాలు, పరస్పర సహకారం- వంటి అంశాలలో మనుషులు తమ దారిని మార్చుకోవాలని ఈ సంవత్సరం సూచిస్తోందా? కరోనా మీద వచ్చిన కవితల్లో అంతర్జాతీయంగా బాగా ప్రసిద్ధి పొందినది "ది గ్రేట్ రియలైజేషన్". మనుషులందరూ వైరస్ తాకిడి నుంచి రక్షించుకోవడానికి దాక్కొనవలసివస్తుంది, ఆ సమయంలో మనుషులు ఒకరినొకరు తెలుసుకుంటారు. కలసిమెలసి ఉండడం ఏమిటో వారికి గుర్తువస్తుంది. ఈ కవితలో ఒక చరణం ఇట్లా ఉంటుంది: "మనుషులు ఒకప్పటిలాగా తిరిగి ఒక్కటవ్వడానికి ఇటువంటి వైరస్ రావాలా?/ అవును, కుశలపడడానికి ముందు ఒక్కోసారి మనం జబ్బుపడవలసివస్తుంది."ఇంకాఅయిపోలేదు. ముడుచుకోవడం, మూగ బోవడం ఇంకా ముగిసిపోలేదు. మంచి రోజులు వస్తాయన్న కబురు ఉన్నది కానీ, ఇంకా తెల్లవారలేదు. మున్నూట అరవై ఐదు రోజులు గడిస్తే ఒక ఏడాది, సూర్యుణ్ణి ఎన్ని కోటానుకోట్ల సార్లు చుట్టిందో ఈ భూమి, నక్షత్రపుంతలు అనేకం దట్టించిన కాలమానంలో ఒక ఏడాది అనగానెంత? ఖండఖండాలుగా విస్ఫుటించిన క్షణమాత్రం! ఈ సాపేక్ష సూక్ష్మక్షణికలో ఎంత బీభత్సం, ఎంత విధ్వంసం? ఒక కొమ్ములు మొలిచిన సూక్ష్మాతిసూక్ష్మ అర్ధజీవి రఖిలిపించినదెంత మృత్యు పరిహాసం!2020 ఇట్లా ఉండబోతుందని ఏ విజనరీకి కూడా తెలియకపోయింది. ఏ గడిలో ఏ గ్రహం దూరిందో జ్యోతిష్యానికి లెక్క తేలడం లేదు. గత్తరల చరిత్రనంతా తిరగరాసి, ఈ అతిక్రిమి ప్రపంచాన్నంతా చుట్టేసింది. రోగులు పట్టని ఆస్పత్రులు, దేహాలకు చోటు లేని శ్మశానాలు. చావుకీ బతుకుకీ నడుమ భయంభయంగా సంచరించిన మానవాళి. హాహాకారాలు, ఆర్తనాదాల నడుమ మనుగడ కోసం పరితాపం. జబ్బు సరే, చావు కూడా సరే. ఇది ప్రతి మనిషి శ్వాసకీ జల్లెడలు బిగించింది. స్పర్శకూ స్పందనకూ మధ్య గోడలు కట్టింది. ఉనికికీ ఉపాధికీ నడుమ లంకె తెంచింది. మానవ క్రియలన్నీ స్తంభించిపోయి, రెక్కాడకుండా పోయింది. రోగంతో పాటు ఆకలి కూడా మాటు వేసింది. చలనం ఆగిపోయింది. విహారం నిలిచిపోయింది. పరామర్శ మూగబోయింది. సమూహం సింహస్వప్నమైంది. స్నేహాలింగనం వికర్షితమైంది. ఆవరించిన అనిశ్చితి, అర్థరహితంగా మారిపోయిన రాత్రింబగళ్లు. విమానాలు లేని ఆకాశాలు. నిశ్శబ్దాన్ని చూడడానికి రహదారులపైకి ప్రవహించిన అడవి. మనుషులు ఉద్రిక్త, సంక్షోభ పరిస్థితులలో మునుపు బతకలేదని కాదు. బాంబుకీ బాంబుకీ నడుమ ఎడం చేసుకుని జీవితం గడిపిన యుద్ధక్షేత్రాలున్నాయి. ఎప్పుడు తెల్లారుతుందో తెలియని అంతర్యుద్ధ కల్లోలాలున్నాయి. దుర్భిక్షంతో కృశించిపోతున్న దేశాలున్నాయి. జాతిహననంతో యమదూతలు చెలరేగిన సందర్భాలున్నాయి. అధికారకాంక్షతో, సంపద మీద లాలసతో, జాతివైరంతో, అహంకారపు దుర్మార్గంతో చీకటిశక్తులు సృష్టించిన బీభత్సాలున్నాయి. ఈ లోకానికి హింస కొత్తది కాదు. భూకంపాలు, సునామీలు, తుఫానులు.. కోట్ల మందిని నమిలిమింగిన కలరాలూ ప్లేగులూ తెల్లజ్వరాలూ నల్లజ్వరాలూ తెలియనవి కావు.వాటన్నిటి కంటె మించినది -ఈ కరోనా వైరస్, ఈ కొవిడ్%--%19. ఇది మనిషిని నిలువెల్లా కంపింపజేసింది. ఒక ప్రయోగ సన్నివేశంలో మనిషిని ముంచి అతని మంచిచెడ్డలను బట్టబయలు చేసింది. మనిషిలోని స్వార్థజీవిని, పరోపకారిని, తాత్వికుడిని, దుర్మార్గుడిని, సాత్వికుడిని ఆవిష్కరించింది. భారతదేశంలో కొవిడ్ ఒక కొత్త సన్నివేశాన్ని ముందుకు తెచ్చింది. సుదూర ప్రాంతాలకు, పట్టణప్రాంతాలకు వలసవెళ్లిన కోట్లాదిమంది శ్రామికులు ఒక్కసారిగా రహదారులపై తిరుగువలస మొదలుపెట్టారు. మిరుమిట్లు గొలిపే అభివృద్ధి ఎవరి స్వేదఫలితమో, అంతిమ పరిశీలనలో, కాలపరీక్షలో పనిచోటు కంటె ఉనికిపట్టే ఎంత ముఖ్యమో ఈ మహా వలసలు నిరూపించాయి. ఈ ఎడతెగని ఊరేగింపులకు దారుల పొడువునా సాటి మనుషులు, మేటి మనుషులు ఆశ్రయమిచ్చారు, ఆహారమిచ్చారు, ఆదరణ చూపారు. ఎవరు రిక్తహస్తాలను ప్రదర్శించారో ఎవరు వాస్తవికతకు కళ్లు మూసుకున్నారో చరిత్రలో నమోదయింది. రోజువారీ పనులు లేవు, చిరుద్యోగాలు మాయమయ్యాయి, ఉద్యోగాలున్నా జీతాలకు కోతలొచ్చాయి, వర్క్ ఫ్రమ్ హోమ్- ఉద్యోగాలు కొన్ని రంగాలలో ఇంకా కొనసాగుతున్న విలాసమే, పని లేకుండా ఇంటిపట్టునే ఉండవలసిరావడం కొందరికి ఇంకా తప్పని విషాదమే. ఆర్థిక వ్యవస్థ కష్టాలు, హాహాకారాలు బాగానే ప్రతిధ్వనించాయి కానీ, గణాంకాల కింద మూలుగులు అణగారిపోయాయి. స్తంభించిన జీవితాలు, ఆదాయాలు మాత్రమే కాదు, విరామం లేకుండా సాగవలసివచ్చిన జీవితాల గురించి కూడా చెప్పుకోవాలి. రైతు విశ్రమించలేదు. వైద్యుడు, ఆరోగ్యసేవకులు విరామం తీసుకోలేదు. పోలీసులు, పాత్రికేయులు విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. ఎవరి జీవితాల నుంచి వారు సందేశాలను గ్రహిస్తూ ఉండవచ్చు. తమ వారెవరో పరులెవరో ఆపదకాలపు వర్తనలను బట్టి తెలుసుకోవచ్చు. కానీ, ప్రముఖులు, ప్రసిద్ధులు మాత్రం తమ గ్రహింపులను చాటింపు వేసుకుని మరీ చెబుతారు. కుటుంబ సంబంధాలు విలువ తెలిసివచ్చిందని, ఇంటిపని ఎంత కష్టమో అర్థమయిందని, తల్లికి టిఫిన్ చేసిపెట్టానని, కుక్కపిల్లతో ఆడుకునే టైము చిక్కిందని.. ఇట్లా కొందరి అనుభవాలు ఆర్భాటాలయ్యాయి. ఎంతో సాహసాన్నో, త్యాగాన్నో ప్రదర్శించిన సాధారణ వ్యక్తుల కథలు కూడా ప్రచారంలోకి వచ్చాయి. 2020 మార్చి మొదలుకొని మన జీవితంలో నుంచి ఒక్కొక్కటి ఎట్లా నిష్క్రమించాయో, ఒక్కొక్కటి ఎట్లా ప్రవేశించాయో జాబితాలు వేసుకుంటే - కొత్తపాతల అంచనాలు వేసుకోవచ్చు.

బయటకు పోవడం నిషిద్ధమయ్యేసరికి, లోపలికి ప్రయాణించడం మొదలుపెట్టాను- అని ఎవరో చెప్పారు. తెలిసి కానీ, తెలియక కానీ, కొంత మౌనానికీ ధ్యానానికీ 2020 సమయం కల్పించింది. కేవలం మరణభయం మాత్రమే సమస్య కాదు. అది ఎప్పుడూ ఉండేదే. దీర్ఘకాలం జీవించగలగడమే అసాధారణం తప్ప, అకాలమరణాలు సాధారణమే. అయితే, తెలియకుండా వచ్చే ప్రమాదం వేరు, తెలిసి వస్తున్న ప్రమాదం వేరు. అకస్మాత్తుగా జీవితాంతానికి సిద్ధపడవలసి రావడం ఒక విషాదం. గత్తరల్లోను, యుద్ధాల్లోనూ మానవప్రాణం విలువ బాగా కుంచించుకుపోతుంది నిజమే కానీ, ఇది దృశ్యమానంగా ఉన్న ఆరోగ్యవైపరీత్యం కాదు. ఊపిరితిత్తులలోకి దూరి లోపలినుంచి తొలిచే జబ్బు. జబ్బు వస్తే దాన్ని అధిగమించగలమా అన్న భయం ఉంటుంది, అదే సమయంలో అనేక అంచెల వైద్య సహాయం అందుతుంది కాబట్టి, మరణాల లెక్కలు తక్కువగా ఉన్నాయి కాబట్టి, అక్కడ భయాన్ని ఆశ జయించే అవకాశం ఉంటుంది. ప్రాణభయానికి తోడు, ఒక అనిశ్చితికి సంబంధించిన స్ఫురణ, అకస్మాత్తుగా జీవన సన్నివేశం తలకిందులు కావడానికి సంబంధించిన దిగ్భ్రాంతి- మనుషులను ఎక్కువగా బాధిస్తున్నాయి. నిరంతరాయంగా అనిశ్చితిని భరించడం సామాన్యం కాదు. మనం అలవాటు పడిన, లేదా సమకూర్చుకున్న మానవ, భౌతిక పర్యావరణాలు ఎప్పుడైనా మారిపోవచ్చునని, మనం ఆ మార్పు ఎదుట నిస్సహాయులుగా ఉండిపోతామని కలిగే గ్రహింపును ఎదుర్కొనడం కష్టం.కొందరికి 2020 కూడా అన్ని సంవత్సరాల లాంటిదే. పైగా, ఈ వైరస్‌ను దానికి సంబంధించిన ఇతర అంశాలను కూడా తమ తమ కార్యసాధనలకు అనువుగా ఉపయోగించుకున్నారు. ఈ ఉపద్రవాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయ ప్రయోజనాలను సాధించుకున్నారు, ప్రత్యర్థుల మీద కేసులు పెట్టారు, నిర్బంధించారు, వేటాడారు. అన్నీ యథావిధిగా జరిగాయి. సరిహద్దుల్లో ఘర్షణలు కూడా జరిగాయి. మన దేశంలోనే కాదు, అన్ని దేశాల్లోనూ కొందరికి ఈ ఉపద్రవం మరొక సాధారణ స్థితి మాత్రమే. ఏవేవో ఆశయాలను సాధించడం కోసం రాజ్యాలతో, ప్రభుత్వాలతో పెద్ద పెద్ద పోరాటాలు చేస్తున్నవారికి కూడా కరోనా కష్టం సాపేక్షంగా చిన్నదే కావచ్చు. ప్రపంచాన్ని మరమ్మత్తు చేయాలనుకునేవారు కూడా కరోనా కళ్లకు గడుతున్న అనేక సత్యాలను పరిగణనలోకి తీసుకోవాలేమో? మరి కొందరు 2020 మనిషికి ఒక సందేశం ఇవ్వడానికి వచ్చిందని, పాఠం చెబుతున్నదని దాన్ని గ్రహించకపోతే ప్రమాదమని హెచ్చరిక చేస్తున్నారు. దురాశ, ప్రలోభం, ప్రకృతి విధ్వంసం, లుప్తమవుతున్న మానవీయ అనుబంధాలు, పరస్పర సహకారం- వంటి అంశాలలో మనుషులు తమ దారిని మార్చుకోవాలని ఈ సంవత్సరం సూచిస్తోందా? కరోనా మీద వచ్చిన కవితల్లో అంతర్జాతీయంగా బాగా ప్రసిద్ధి పొందినది "ది గ్రేట్ రియలైజేషన్" (టామ్ రాబర్ట్స్). మనుషులందరూ వైరస్ తాకిడి నుంచి రక్షించుకోవడానికి దాక్కొనవలసివస్తుంది, ఆ సమయంలో మనుషులు ఒకరినొకరు తెలుసుకుంటారు. కలసిమెలసి ఉండడం ఏమిటో వారికి గుర్తువస్తుంది. ఇటువంటి కథాకవితాంశతో పిల్లలకు ఉద్దేశించి రాసినట్టుండే ఈ కవితలో ఒక చరణం ఇట్లా ఉంటుంది:

**"మనుషులు ఒకప్పటిలాగా తిరిగి ఒక్కటవ్వడానికి ఇటువంటి వైరస్ రావాలా?**
**అవును, కుశలపడడానికి ముందు ఒక్కోసారి మనం జబ్బుపడవలసివస్తుంది."**

# హిందువు - తెలంగాణ




కేసీఆర్‌కు మొదట్లో తెలంగాణ సెంటిమెంట్ ఉపయోగపడినట్టే, ఇప్పుడు బీజేపీకి రాష్ట్రంలో హిందుత్వం అజెండా ఉపయోగపడుతోంది! హిందూత్వ అజెండా వల్ల బీజేపీకి రాజకీయంగా తాత్కాలిక ప్రయోజనం కలిగితే కలగవచ్చు. కానీ, దీర్ఘకాలం నిలదొక్కుకోవటానికి అభివృద్ధి అజెండా తప్ప ఆ పార్టీకి మరో మార్గం లేదు! ప్రత్యేకించి తెలంగాణ వంటి ప్రగతిశీల, చైతన్యవంతమైన రాష్ట్రంలో హిందుత్వ మాత్రలు ఎక్కువ కాలం పనిచేయవని బీజేపీ ఎంత తొందరగా గుర్తిస్తే, అంత మంచిది!! శివలింగం మీద తేలు ఉంది. ఆ లింగానికి అభిషేకం చేస్తున్న భక్తుడిని తేలు కుడుతోంది. దానిపై ఒక్క దెబ్బ వేసి చంపే అవకాశం ఉన్నప్పటికీ, భక్తుడు మాత్రం ఆ పని చేయలేదు. పంటి బిగువన నొప్పి భరిస్తూనే, అభిషేకం పూర్తి చేశాడు. తాను వేసే దెబ్బ పొరపాటున లింగానికి తగిలితే, శివుడికి కోపం వస్తుందేమో అని భక్తుడి మదిలో తలెత్తిన శంక, భయం.. తేలును కొట్టకుండా చేశాయి. 'శివ లింగం మీద తేలు' అనే నానుడి వెనుక పరమార్థం ఇది.ఆరున్నర ఏళ్ల క్రితం తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్నప్పుడు టీఆర్ఎస్ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు దూకుడు జగద్విదితమే. కేసీఆర్ శృతి మించి దూషించినప్పటికీ, రాజకీయ ప్రత్యర్థులు గట్టిగా బదులిచ్చే సాహసం చేయలేదు. ఆయనను తప్పుబడితే తెలంగాణ ప్రజలకు ఎక్కడ కోపం వస్తుందో అని మిన్నకుండిపోయారు. ఎందుకంటే, కేసీఆర్ అవటానికి ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు అయినప్పటికీ, 'తెలంగాణ'కు ప్రతీకగా నిలవటం వల్ల..ఆరున్నర ఏళ్ల నుంచి కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న బీజేపీని దునుమాడితే, హిందువులపై దాడి అనే అభిప్రాయం క్రమంగా బలపడుతోంది. దేశంలో మెజార్టీ ప్రజలు హిందువులే కాబట్టి, బీజేపీ వ్యతిరేకులు ఆ పార్టీని మతం ప్రాతిపదికన నిందించాలంటే వెనుకాముందు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే, కేంద్రంలోని అధికార బీజేపీ తాము చేసిన అభివృద్ధి కంటే ఎక్కువగా హిందూత్వ అజెండాను నమ్ముకోవటం వల్ల..అప్పుడు కేసీఆర్‌ను, ఇప్పుడు బీజేపీని తేలు అనే జీవితో పోల్చటం నా ఉద్దేశం కాదు. నాడు తెలంగాణ, నేడు హిందువులను శివలింగంగా చూడాల్సి రావటవే సారూప్యత!!తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని ఉరకలెత్తించే క్రమంలో కేసీఆర్ మాటల తూటాలతో చెలరేగిపోయారు. వేర్వేరు కారణాల వల్ల ఆంధ్రా వాళ్లపై ఇక్కడి ప్రజల్లో గూడుకట్టుకున్న వ్యతిరేకతను ఆయన రాజకీయంగా సొమ్ము చేసుకోవటానికి వెనుకాడలేదు. 'ఆంధ్రా వాళ్లది పెండ బిర్యానీ!'.. 'లంకలో పుట్టిన వాళ్లంతా రాక్షసులే!!'.. 'ఎవని తెలుగు తల్లి? ఎవనికి పుట్టిన తల్లి??' వంటి వివాదాస్పద వ్యాఖ్యలు ఎన్నో అప్పుడు కేసీఆర్ నోట వచ్చాయి. ఇవి తెలంగాణ భూమి పుత్రుల 'ఇగో'ను సంతృప్తి పర్చాయి. 'అబ్బ..! ఆంధ్రోళ్లను ఏం తిడుతున్నాడ్రా!!' అని ఆ సమయాన తెలంగాణలో కేసీఆర్‌ను మెచ్చుకోకుండా ఉండని వాళ్లు లేరంటే అతిశయోక్తి కాదు. దీని వల్లనే తెలంగాణవాదాన్ని, సెంటిమెంట్‌ను రగిలించటం ఆయనకు తేలికైంది. రాష్ట్ర సాధన ఉద్యమం తీరం చేరింది. 2014లో ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కొన్ని నెలల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్‌ను కేసీఆర్ బాగా వాడుకున్నారనేది ఎవరూ కాదనలేని సత్యం. ఆయన కాంగ్రెస్, టీడీపీలను ఆంధ్రా పార్టీలుగా, టీఆర్ఎస్‌ను తెలంగాణ ఇంటి పార్టీగానూ అభివర్ణించారు. తన వాదనతో జనాన్ని మెప్పించారు కూడా. అప్పటికే కాంగ్రెస్, టీడీపీ పాలన తీరుపై మొహమెత్తిన తెలంగాణ ప్రాంతం ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్‌ని ఆదరించింది.తర్వాత ముందస్తు అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 2018 నాటికి రాష్ట్ర రాజకీయ సమీకరణాల్లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, టీజేఎస్.. మహా కూటమిగా జట్టు కట్టి టీఆర్ఎస్‌తో తలపడ్డాయి. అప్పుడు కూడా కేసీఆర్ నాలుగున్నర ఏళ్ల తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి కంటే, తెలంగాణ సెంటిమెంట్‌పైనే అధికంగా ఆధారపడ్డారు. మహా కూటమిలో చంద్రబాబు భాగస్వామిగా ఉండటాన్ని తెలంగాణ ప్రజలకు బూచిగా చూపించారు. 'ఆంధ్రా బాబు మళ్లీ వస్తున్నాడు!' అని మరోసారి సెంటిమెంట్‌ను రాజేశారు. ఉమ్మడి ఏపీ సీఎంగా చంద్రబాబు హయాంలో హైదరాబాద్‌సహా తెలంగాణ ప్రాంతంలోనూ ఎంతో కొంత అభివృద్ధి జరిగినప్పటికీ, ఉద్యమ కాల గమనంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై ఆయన వైఖరి, తీసుకున్న నిర్ణయాలు ఇక్కడి ప్రజలకు అజీర్ణంగానే ఉండిపోయాయి. దీనిని కేసీఆర్ సానుకూలంగా మలుచుకొని రెండవసారి అధికారాన్ని దక్కించుకున్నారు.2019 లోక్‌సభ ఎన్నికలు వచ్చేసరికి కేసీఆర్ ఇంకోసారి తెలంగాణ సెంటిమెంట్‌ను వాడుకునే అవకాశం లేకుండా పోయింది. అప్పటికే రాష్ట్రం ఏర్పడి ఐదేళ్లు కావచ్చింది. 'ఇంకా సెంటిమెంట్ ఏంది? మాకోసం ఏం చేశారు అన్నది ముఖ్యం' అనే ధోరణి ప్రజల్లో పెరిగింది. మరోవైపు కేసీఆర్ రాజకీయ ఎత్తుగడల పర్యవసానంగా టీడీపీ ఉనికి ప్రశ్నార్థకమైంది. కాంగ్రెస్ కుదేలైంది. బీజేపీ 105 అసెంబ్లీ స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయి, డీలా పడిన సందర్భం అది. ఈ దశలో తనయుడు కేటీఆర్‌ను తన స్థానంలో సీఎంను చేసి, జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలని కమలనాథులను కేసీఆర్ టార్గెట్ చేసుకోవటంతోనే అసలు కథ మొదలైంది.ఆడే నోరు.. కదిలే కాలు ఊరుకోదు కదా! లోక్‌సభ ఎన్నికల్లోనూ కేసీఆర్ తన మాటల మంత్రాంగానికి పదును పెట్టారు. కరీంనగర్ ప్రచార సభలో 'హిందూగాళ్లు.. బొందూగాళ్లు' అనే వ్యాఖ్యలు చేశారు. వరుస ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రానప్పటికీ, తెలంగాణలో పాగా వేయటానికి ఎంతోకాలంగా కాచుకొని ఉన్న బీజేపీకి కేసీఆర్ వ్యాఖ్యలు వరంగా మారాయి. ఆయాచితంగా అందివచ్చిన అవకాశాన్ని ఎవరైనా ఎందుకు వదులుకుంటారు? కేసీఆర్ కరీంనగర్ గడప దాటకముందే కమలనాథులు, ఆయన హిందువులపై చేసిన వ్యాఖ్యలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచాన్ని చుట్టించారు. పనిలోపనిగా టీఆర్ఎస్‌కి వ్యతిరేకంగా, బీజేపీకి అనుకూలంగా హిందువులను కూడగట్టే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అసలికే టీఆర్ఎస్ పార్టీ, ఎంఐఎం మధ్య దోస్తీ బహిరంగ రహస్యం కావటం, బీజేపీ కార్యాన్ని మరింత తేలిక చేసింది. ఇందుకు స్థానిక పరిస్థితులు కూడా తోడు కావటంతో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలిచింది. టీఆర్ఎస్‌కి ఆ పార్టీ నుంచి ఎదురైన మొదటి సవాల్ ఇదే!లోక్‌సభ పోరు తదుపరి పరిషత్, మునిసిపల్ ఎన్నికల్లో చతికిలపడినప్పటికీ, కమలనాథులు హిందూత్వ అజెండాను వదిలిపెట్టలేదు. ఎంఐఎం, ముస్లిములకు టీఆర్ఎస్ కొమ్ముకాస్తోందనే దాడిని చాపకింద నీరులా కొనసాగిస్తూ వచ్చారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ సర్కారుతో సఖ్యతగా మెలిగితే, రాష్ట్రానికి కొత్త పథకాలు, అనుమతులు, నిధులు తెచ్చుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వంగా టీఆర్ఎస్ ఆశ పడింది. కేంద్రానికి అంశాల వారీ మద్దతు కొనసాగించింది. పలువురు కేంద్ర మంత్రులు రాష్ట్ర పర్యటనల్లో తమ పథకాలను మెచ్చుకుంటే, ఉబ్బితబ్బిబైపోయింది. అనుకోకుండా దుబ్బాక అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలు వస్తేగానీ, బీజేపీ తత్వం ఏమిటో టీఆర్ఎస్‌కి బోధపడలేదు. ఇదివరకటిలా తెలంగాణ సెంటిమెంట్ అస్త్రం లేకపోవటంతో దుబ్బాక పోరులో 'గులాబీ' దళం తాము చేసిన అభివృద్ధినే ఆయుధంగా సంధించింది. బీజేపీ మాత్రం లోక్‌సభ ఎన్నికల తరహాలోనే హిందూత్వ ప్రచారానికి పెద్దపీట వేసింది. ఆ ఎన్నికల్లో కమలనాథుల సోషల్ మీడియా ప్రచారానికి ఒక దశలో టీఆర్ఎస్ ఉక్కపోతకు గురైంది. దాని నుంచి బయటపడి, ఎదురుదాడికి సిద్ధమయ్యేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దుబ్బాక ఫలితం ప్రతికూలంగా వచ్చాకగానీ, టీఆర్ఎస్ నాయకత్వానికి జ్ఞానోదయం కలగలేదు!ఆ వెంటనే కొనితెచ్చుకున్న జీహెచ్ఎంసీ ఎన్నికల సమరంలోనూ టీఆర్ఎస్, తమ అమ్ముల పొదిలో మిగిలిన ఆఖరి బాణం అభివృద్ధితోనే పోరాడింది. బీజేపీ మాత్రం అభివృద్ధి హిందూత్వం అనే రెండు అంచుల కత్తిని ఇష్టానుసారం తిప్పింది. టీఆర్ఎస్‌కి ఎంఐఎంతో ఉన్న సంబంధ బాంధవ్యాలను దృష్టిలో పెట్టుకొని, కమలనాథులందరూ హిందూత్వ అంచును నూరటంలోనే నిమగ్నమయ్యారు. ఇది మెజార్టీ ప్రజలకు కొత్తగా అనిపించింది. టీఆర్ఎస్‌ని బాగా ఇబ్బంది పెట్టింది. దీనిని ఆ పార్టీ నేతలు బయటికి అంగీకరించకపోవచ్చు! కానీ, వారి అంతరాత్మకు అదే పచ్చి నిజం అని తెలుసు!!కేసీఆర్‌కు మొదట్లో తెలంగాణ సెంటిమెంట్ ఉపయోగపడినట్టే, ఇప్పుడు బీజేపీకి రాష్ట్రంలో హిందుత్వం అజెండా ఉపయోగపడుతోంది!అల్లోపతి మందుల వాడకం గడువు తీరినట్టు.. కొంచెం అటు, ఇటుగా ఐదేళ్లతోనే తెలంగాణ సెంటిమెంట్ కాల పరిమితి తీరిపోయింది. గడువు తీరిన మాత్రను వేసుకుంటే, వికటించటం తప్ప ప్రయోజనం ఉండదు! అందుకేనేమో కాలం తీరిన తెలంగాణ సెంటిమెంట్‌ను కేసీఆర్ సన్యసించారు!? కొత్తగా రాష్ట్ర ప్రజల స్వీయ అనుభవంలోకి వచ్చిన అభివృద్ధి జెండాను చేబూనారు. సూర్య, చంద్రుల మాదిరి శాశ్వతమైన ఈ జెండా, భావోద్వేగాల పొరలు కమ్మేసిన కళ్లకు కనిపించకపోవచ్చు! కానీ, ఏదో ఒక రోజు ఆకాశాన్ని కమ్ముకున్న మబ్బుల వలె ఆ పొరలు కూడా తొలగిపోయేవే!!బీజేపీ హిందూత్వ అజెండా అనేది చక్కెర పూత పూసిన చేదు గుళిక లాంటిది! మొదట్లో జనానికి తియ్యగా ఉన్నప్పటికీ, కరిగే కొద్దీ చేదు రుచి చూడక తప్పదు!! హిందూత్వ అజెండా వల్ల బీజేపీకి రాజకీయంగా తాత్కాలిక ప్రయోజనం కలిగితే కలగవచ్చు. కానీ, దీర్ఘకాలం నిలదొక్కుకోవటానికి అభివృద్ధి అజెండా తప్ప ఆ పార్టీకి మరో మార్గం లేదు! ప్రత్యేకించి తెలంగాణ వంటి ప్రగతిశీల, చైతన్యవంతమైన రాష్ట్రంలో హిందుత్వ మాత్రలు ఎక్కువ కాలం పనిచేయవని బీజేపీ ఎంత తొందరగా గుర్తిస్తే, అంత మంచిది!! ఎందుకంటే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చే సమయానికి హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలో ఉంది. తర్వాత ఇండియన్ యూనియన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగమైనప్పటికీ, తెలంగాణ గడ్డ హిందూ, ముస్లిం కుటుంబాల సమైక్య జీవనంతో ప్రత్యేకతను చాటుకుంది. సంస్కృతి, సంప్రదాయాల్లో కొత్త ఒరవడికి నాందీవాచకం పలికింది. అంతేకాదు.. పూర్వం నుంచి ఇక్కడ మత మార్పులు తక్కువే! ఇప్పుడు స్వార్థ రాజకీయాల కోసం మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు ఏ పార్టీ చేసినా, ఒప్పు ఎలా అవుతుంది? దేశానికి వ్యతిరేకంగా జరిగే ఉగ్రవాద చర్యల్లో లేదా హిందూ మతాన్ని కించపర్చే కుసంస్కారుల్లో ఎవరైనా ముస్లిం మతస్తులు ఉంటే, రాష్ట్రంలోని ముస్లింలందరినీ అదే కోణంలో చూడటం ఎంతవరకు సమంజసం? బీజేపీ మూలాల్లో ఒకటిగా భావించే శ్రీ సరస్వతి శిశుమందిరాల్లో హిందూ, ముస్లిం మతస్తులు కలిసి చదువుకోలేదా? శిశు మందిరాల్లో సదాచారం అభ్యసించి, స్నేహితుల్లా బయటికి వచ్చి, వేర్వేరు వృత్తుల్లో స్థిరపడ్డ వాళ్లంతా ఇప్పుడు మతం పేరుతో విడిపోయి ద్వేషించుకోవాలా?దేహంలో రోగ నిరోధక శక్తి పెంచుకోవటానికి యాంటీబయోటిక్స్ ఉపయోగిస్తారు.

# మచ్చ లేని మహారాజు బిజెపి నాయకుడు



బాలాపూర్ : ప్రజాపాలన : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో బీజేపీ నేతలు కార్యకర్తల సమక్షంలో బడంగ్పేట్, మీర్పేట్, కార్పొరేషన్స్ బిజెపి అధ్యక్షుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో మొన్న జరిగిన సంఘటనను ఉద్దేశించి 119 సర్వేనెంబర్ బీజేపీ జెండా దిమ్మెను కూల్చిన కమిషనర్ అధికారుల సిబ్బంది చినుకు చినుకు గాలివాన అయినట్టు బుధవారం నాడు మున్సిపల్ కార్యాలయం ముందు జిల్లా నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, బిజెపి కార్యకర్తలతో ధర్నా లో పాల్గొన్న అనంతరం పోలీసుల మధ్య కార్యకర్తల మధ్య తొక్కిసలాట చోటు చేసుకున్నాయి. కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిన్న జరిగిన వివాదం లో చోటుచేసు కున్న పరిణామాలలో అనుసరించి, బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి మాట్లాడుతూ..... టిఆర్ఎన్ పార్టీ సీనియర్ నాయకుడు మీర్ పేట మున్సిపల్ కమిషనర్ మా.. కమిషనర్ అని అనడం సమంజసం కాదు....? రాజ్యాంగ చట్టం ప్రకారం వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి ప్రతి ఒక్కరికి అవసరాలు తీర్చే బాధ్యత గల ఉన్నత స్థాయిలో అధికారినీ చెప్పారు. అదేవిధంగా మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలందరికీ సమస్యల తీర్చే కమిషనర్, కానీ ఒక పార్టీకి చెందిన కమిషనర్ కాదని....? టిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలని చెప్పారు. బిజెపి నేతలు ఒక ఉన్నత అధికారి చేసిన తప్పును తెలుసుకోవాలని ధర్నా చేశాం. గాని మీరు మా మీద టిఆర్ఎస్ పార్టీ నాయకులు నేతలు నిన్న విలేకర్ల సమావేశంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని అన్నారు. ఇది మీకు తగునా....? టిఆర్ఎస్ పార్టీ నేతలు ఇలా మాట్లాడుతున్నందుకు ఖండిస్తు ముక్త కంఠంతో బిజెపి నేతలు హెచ్చరిస్తూ... ఖబర్దార్....?! ఇంకోసారి ఇలా జరిగితే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తపరిచారు. మా నాయకుడు అంచెలంచెలుగా ఎదుగుతున్న మచ్చలేని మహారాజు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ ఎన్నికలలో గట్టిపోటీ ఇచ్చాం, కార్పొరేషన్ ఎన్నికల్లో కందుకూరు నుంచి ఆర్.కె.పురం వరకు బిజెపి పార్టీ గెలుపు చూశారు. మొన్న దుబ్బాక నిన్న జిహెచ్ఎంసి ఎదుగుతున్నది మేము ప్రజలం దరికీ తెలిసిన విషయమే అన్నారు.. మీరు సహించలేక ఇలా చేస్తున్నారు. కమిషనర్ గారు అందరినీ సమానంగా చూడాలి పక్షపాతం లేకుండా సమస్యలను తీర్చాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వము తో మీరు కుమ్మక్కై తే బయట పడే రోజు దగ్గరలోనే ఉన్న అప్పుడు ఇబ్బందులకు గురి అవుతారు. బిజెపి పార్టీ ఎప్పుడు ఎల్లవేళలా ప్రజల తరపున నాయం గురించి పోరాటం చేసస్తా ముందుకు సాగుతుందని చెప్పారు. గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద సాయము అంటూ వరద తో పాటు బురద మింగిన ప్రభుత్వం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా, బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బడంగ్పేట్ మీర్పేట్ కార్పొరేషన్స్ కార్పొరేటర్లు, వివిధ మోర్చ అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఉద్యోగి జీవితంలో బదిలీలు సర్వసాధారణం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 ( ప్రజాపాలన ): ప్రతి ఉద్యోగి జీవితంలో బదిలీలు సర్వసాధారణమని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా సమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్ట్ రఘు సాగర్ బదిలీపై రంగారెడ్డి జిల్లాకు వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక గ్రంథాలయం ఆవరణలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. మీడియా వృత్తి ఎంతో పవిత్రమైందని, దానిని ఎప్పటికీ వదులుకోవద్దన్నారు. అందరితో కలిసి మెలసి ఉండడంతో పాటు చేసే వృత్తికి న్యాయం చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బస్వరాజ్, శఫీ, సత్యం, రాంచందర్,ఆనంద్, ప్రింట్ మీడియా ప్రతినిధులు గిరిష్, దామోదర్, శ్రీధర్, రమణ, నర్సిములు, రఘు, మహేశ్, మాచన్నగారి గైబులు, చుక్కయ్య, రవి, వెంకటేశ్,ఆశోక, ఆశోక్, శ్రీకాంత్, శంఖర్, ప్రమోద్, శివ తదితరులు ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



మధిర, డిసెంబర్ 15, ప్రజాపాలన : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ రోజు అడ్వాన్స్ గా నూతన సంవత్సర వేడుకలను అధికారులు, ఇబ్బంది జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ మండల పరిషత్ అధ్యక్షురాలు లలిత గారు, ఎంపీడీఓ విజయ్ భాస్కర్ రెడ్డి గారు, తహసీల్దార్ సైదులు గారు , ఎంపీఓ రాజారావు గారు, %ఎవశీ% ప్రభాకర్ గారు , %ఖజూశీ% జానికిరామిరెడ్డి గారు , కార్యాలయం సిబ్బంది , పంచాయతీ సెక్రటరీలు, %వస్త్రం% సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ కోర్ కమిటీ నియామకం

జగిత్యాల, డిసెంబర్ 31 (ప్రజాపాలన): జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవం కాగా, కొత్తపంథాలో ప్రెస్ క్లబ్ కోర్ కమిటీ నియామకం చేశారు. గురువారం కోరుకమిటీ సభ్యులుగా చుక్కగంగారెడ్డి, బుర్ర సత్యనారాయణ, సోమ జీవన్ రెడ్డి, అనంతుల కాంతారావు, తోట హన్మంత్ పటేల్, బోద మనోహర నంద ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల గోపి కృష్ణారావు, ముఖ్య సలహాదారు ధ్యావర సంజీవరాజు ప్రకటించారు. అలాగే ఆర్గనైసింగ్ కార్యదర్శిగా జంబర్తి హరి వంశీని కార్యవర్గం ఏకగ్రీవంగా నియమించామని రెండు రోజుల క్రితం అందుబాటులో లేకపోవడంతో ప్రకటించలేదని తెలిపారు.

## మారి సంస్థ వరదబాధితులకు నిత్యవసర సామగ్రి పంపిణీ






బాలాపూర్ : ప్రజాపాలన : మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా లో నీ ఆనంద్ ఫంక్షన్ హాల్ లో నిరుపేద కుటుంబాలకు మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సిఐ చేతుల మీదగా నిత్యావసర సరుకులు మారి స్వచ్ఛంద సంస్థ వాళ్లు అందజేశారు. సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారి ఆదేశానుసారం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్, ప్రశాంత్ నగర్ లో గతంలో భారీగా కురిసిన వర్షాల వల్ల ముంపుకు గురైన 380 నిరుపేద కుటుంబాలకి భారత గ్రామ నవ నిర్మాణ మారి స్వచ్ఛంద సంస్థ అందించడం చాలా గర్వకారణం అని కొనియాడారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో నిరుపేదలకు ఎంతో సాయం చేసిన ఈ స్వచ్ఛంద సంస్థ వాళ్లు అన్నారు. కోవిడ్-19 ఉన్న వారికి కూడా డ్రై రేషన్ పుడ్డు ఇచ్చారు. వంద ముంపుకు గురైన వారికి 25 కేజీల బియ్యం, 15 రకాల నిత్యావసర సామగ్రి వస్తువులు ఇచ్చారు. నిరుపేదలను ఆదుకునందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత గ్రామ నవ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రామ జ్యోతి, మీర్ పేట పోలీస్ సీఐ మహేందర్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ జై రామ్, సోషల్ మీడియా కన్వీనర్ సిల్ వెరీ సాంబశివ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ మాసాన్ని వెంకన్న,, ప్రదీప్ మరియు కౌన్సిలర్ అశోక్, సురేందర్ మరియు మారి ఛాంపియన్ లు రేణుక, మంజుల, శివాని రెడ్డి, మహేశ్వరి, మంజువాణి, కన్యాకుమారి, మోహన్ కృష్ణ రాము తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



మల్లాపూర్: డిసెంబర్ 31 (ప్రజాపాలన) మల్లాపూర్ మండలం ముత్యంపెట్ గ్రామంలో మండల వైస్ ఎంపీపీ గౌరు నాగేష్ ఇంటి నిర్మాణం కొరకు చేపట్టిన భూమి పూజలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజమ్మ దంపతులు పాల్గొన్నారు..

## వికలాంగులు ధృవీకరణ పత్రం కొరకు మీ సేవ లో స్లాట్ బుక్ చేసుకోవాలి

### డిఆర్డిఎ పిడి శేషాద్రి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 31, ప్రజాపాలన : వికలాంగులు ధృవీకరణ పత్రాల కోసం మీ సేవలో జనవరి 1, 2021 నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని డిఆర్డిఎ పిడి శేషాద్రి గురువారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వికలాంగ ధృవీకరణ షత్రం పొందుటకు మీ నేవలో స్లాట్ బుక్ చేసుకోని నిర్ణీత తేదిలలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ ని నంప్రదిస్తున్న విధంగానే, గతంలో పొందిన నదరం సర్టిఫికేట్ యొక్క పరిమిత కాలం పూర్తి అయిన వారు రెనెవల్ కొరకు, నూతనంగా నర్టిఫికేట్ పొందుటకు జనవరి 1 నుండి 2021 నుండి మీ సేవ సెంటర్లో స్లాట్ బుక్ చేసుకోవానికి అవకాశం కల్పించనైన దని అన్నారు. ఈ విధంగా స్లాట్ బుక్ చేసుకొన్న వారు జనవరి 21, ఫిబ్రవరి 10 %డ% 25, మార్చి 23 తేదిలలో నదరం క్యాంపునకు హాజరై వికలాంగ ధృవీకరణ పత్రంను పొందగలరన్నారు. ఈ అవకాశమును నంబంధితులు నద్వినియోగ పర్చుకోగ లరని తెలియజేశారు.

## బీరుపూర్ తహశీల్దార్ కార్యాలయంలో ఇసుక వేలంపాట

బీరుపూర్, డిసెంబర్ 31 (ప్రజాపాలన): బీరుపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఇసుక వేలంపాట కలదు. తహశీల్దార్ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం చిత్రవేణి గూడెం గ్రామ పరిధిలో 150 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును రెవెన్యూ అధికారులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కావలసిన వారు జనవరి 2 శనివారం రోజున ఉదయం 11:30 ని: వేలంపాటలో పాల్గొని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేసుకోవాల్సిందిగా తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ బ్యాంక్ చైర్మన్





బాలాపూర్: ప్రజాపాలన : బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో ఉన్న ది భాగ్యనగర్ సహకార సొసైటీ బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ. బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ..... 2020 సంవత్సరంలో ప్రజలు, రైతులు అతివృష్టి వర్షాల వల్ల అదేవిధంగా కరోనా మహమ్మారి వ్యాధి వల్ల చాలా ఇబ్బందులకు గురయ్యారు. రేపు వచ్చే నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంపదలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ వైస్ చైర్మన్ బంగారి బాబు, డైరెక్టర్లు యెల్చల సుదర్శన్ రెడ్డి, కం దాడి జ్యోతి, తిరుపతి, గిరిరాజ్, చప్పిడి కొండల్ రెడ్డి, చిగురింత శ్రీ రామ్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ పిండి నారాయణరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సువర్ణ, మరియు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యం పాటిద్దాం:ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 ( ప్రజాపాలన ) : మత సామరస్యం పాటిద్దామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని శివరాం నగర్ కాలనీ మరియు బూర్గుపల్లి గ్రామాలలో దర్గా యందు చాదర్ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరై, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం, మాజీ గ్రంధాలయ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు, మైనారిటీ కమిటీ సభ్యుడు జైనొద్దిన్, మైనారిటీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో చలిపులి



అదిలాబాద్, డిసెంబర్ 31 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలతో పాటు మారుమూల పల్లెల్లో పగటి ఉష్ణోగ్రతలు ఆమాంతం పడిపోయి చలి విజృంభిస్తుండడంతో సామాన్య జనజీవనం అల్లాడిపోతోంది. ఆదివారం భీంపూర్ మండలంలో 3.0 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదుకాగా ఆదిలాబాద్లో 4.4 డిగ్రీల సెల్సియస్ రికార్డయింది. గత రెండు మూడు రోజులుగా అతి శీతల గాలులు జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుండడంతో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు పాక్షికంగా పనిచేస్తున్నాయి. ఉత్తరాది నుండి వీస్తున్న చలి గాలుల ప్రభావంగానే ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో రికార్డుస్థాయిలోకనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, మరో పది రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఉదయం 5 గంటల నుంచే ఆదిలాబాద్ పట్టణంతో పాటు పరిసరాల్లో మంచు దుప్పటి కమ్మేయడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి వేళల్లో విపరీతమైన మంచు కురుస్తుండడంతో పట్టణాలు, పల్లెలు మరో కశ్మీరాన్ని తలపిస్తున్నాయి. ప్రభుత్వ వసతి గృహాల్లో అరకొర సౌకర్యాలతో నిద్రిస్తున్న విద్యార్థుల పరిస్థితి కడుదయనీయంగా మారింది. సుమారు 70కిపైగా వసతి గృహాల్లో సోలార్ విద్యుత్ పనిచేయకపోవడంతో చిన్నారులు చన్నీటి స్నానాలు ఆచరిస్తూ అస్వస్థతకు గురవుతున్నారు. ఉట్నూరు, ఆసిఫాబాద్, బోథ్, ఇంద్రవెల్లి ప్రాంతాల్లో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు శ్వాసకోశ సంబంధ వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. చర్మవ్యాధులు కూడా చలి పంజాకు వెంటాడుతుండడంతో ప్రజలు పాలుపోని పరిస్థితిని ఎదుర్కోవల్సి వస్తోంది. శనివారం అత్యల్పంగా అర్లిటిలో 3.0డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదుకాగా ఆదివారం సైతం భీంపూర్ మండలంలో 3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదుకాగా ఆదిలాబాద్లో 4.4 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. మంచిర్యాల జిల్లాలో 5.3 డిగ్రీలు, నిర్మల్లో 5.6 డిగ్రీలు నమోదు కావడం గమనార్హం

# వసతి గృహాలను పునః ప్రారంభానికంటే ముందు శానిటైజ్ చేయాలి

## జిల్లా బిసి సంక్షేమ అధికారిణి అన్నెపు పుష్పలత




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 ( ప్రజాపాలన ) : జిల్లాలోని వసతి గృహాలను పునః ప్రారంభాని కంటే ముందు శుభ్రపరిచి, శానిటైజ్ చేయించాలని జిల్లా బిసి సంక్షేమ అధికారిణి అన్నెపు పుష్పలత తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహం కొత్తగడిలో పోక్సో చట్టం 2012, వసతి గృహాల నిర్వహణపై వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి పుష్పలత అధ్యక్షతన అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన సమయసారిణి ప్రకారం సిబ్బంది నడుచుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం ప్రార్థన సమయంలో కోవిడ్ 19 గురించి వివరించాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం స్టడీ అవర్స్ ను నిర్వహించాలని పేర్కొన్నారు. క్రీడలు, ఆహారం, భవనం, స్టడీ, శానిటేషన్, ఆరోగ్యం వంటి వాటిని ప్రణాళికను అనుసరించాలని చెప్పారు. వసతి గృహాలలో పదవ తరగతి విద్యార్థులు 10 మంది కంటే ఎక్కువగా ఉంటే 4 విషయాలకు సంబంధించిన ట్యూటర్స్ ను నియమించుకోవాలని అన్నారు. నెలకు ఒకసారి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని వివరించారు. 3 నెలలకు ఒకసారి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. వసతి గృహాల రికార్డులను ఎప్పటికప్పుడు నూతన అంశాలను నమోదు చేయాలని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. ఉదయం, సాయంత్రం హాజరు తీసుకోవాలని పేర్కొన్నారు. నిఘా నేత్రాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రతి రోజు పాఠశాలకు వెళ్ళి వసతి గృహాల విద్యార్థుల చదువుకు సంబంధించిన వివరాలను సంబంధిత బోధకులను, ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు స్లిప్ టెస్టులు, వారాంతపు పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. వసతి గృహాలలో చేరిన ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు, పుస్తకాలు, బెడ్ షీట్స్, యూనిఫామ్స్, కార్పెట్లు వంటి వాటిని సమంగా ఇవ్వాలన్నారు. వసతి గృహాల్లో పని చేసే సిబ్బంది రాకపోకల సమయాలను రిజిష్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధులతో ఆట వస్తువులు, గ్రంథాలయ పుస్తకాలు కొనాలని అన్నారు. వసతి గృహాలలో తగిన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి శనివారం శ్రమదానం చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు 5 మొక్కల చొప్పున నాటి సంరక్షించాలన్నారు. బాలికల సంరక్షణ చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధి . కారిణి రేణుకాదేవి, డిటిఒ దశరథ్, చైల్డ్ లైన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలు



మధిర, డిసెంబర్ 15, ప్రజాపాలన : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో తలారి వెంకటేశ్వరరావు గారి 8వ వర్ధంతి వేడుకలు మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సిపిఐ మండల కార్యదర్శి వుట్ల కొండలరావు అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమంలో ముందుగా అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు గారి స్మారక స్థూపానికి మహిళా సమైక్య జాతీయ నాయకురాలు మందడపు రాణి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవి బాబు మాట్లాడుతూ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు గారు సిపిఐ పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని వెంకటేశ్వరావు సారధ్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, పేదల పక్షాన అనేక భూ పోరాటాలు కొనసాగించారని, అలాగే మహబూబాబాద్ జిల్లా లోని జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ అభ్యుదయం కోసం ఎంతో కృషి చేశారని ఉన్నారు. బోనకల్ సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు గారు మధిర ప్రాంతమే కాకుండా ఖమ్మం జిల్లా, మహబూబాద్ జిల్లా, పరిధిలో అనేక సమస్యల కోసం పేదల పక్షాన పోరాడి వారికి న్యాయం జరిగేలా కృషి చేశారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉన్న వ్యక్తిగా వారి పేరుతో మహబూబాద్ లోని తలారి వెంకటేశ్వరరావు నగర్ అని ఒక కాలనీ కి అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు గారి పేరు పెట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ,పట్టణ సహాయ కార్యదర్శి పెరుమలపల్లి ప్రకాష్ రావు,ఎస్ కే కొండ,జిల్లా బ్రహ్మం,అప్పారావు,మంగళగిరి రామాంజనేయులు,కుమారుడు తలారి రమేష్, నాగేంద్రమ్మ, రాధమ్మ, రామారావు. తలారి ఏడుకొండలు, కోటమ్మ, భూలక్ష్మి,ం ాజేశ్వరి, కుమారి, దయా,కృష్ణవేణి,బంక వెంకటేష్, పా ార్వ తి , య ా శో ద ా , కరుణమ్మ, ముఖ్య నాయకులు బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యూటీఎఫ్ కార్యాలయానికి ప్రింటర్ బహూకరణ

మధిర, డిసెంబర్ 15, ప్రజాపాలన : ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు కె. యం. జె.రత్నకుమారి గారి 20 వేల రూపాయల ఆర్థిక వితరణతో యూటీఎఫ్ కార్యాలయానికి బహుకరించిన ప్రింటర్ ను %బాదీ×% చీఫ్ మేనేజర్, లతో కలసి మొంద్రు ఆశీర్వాదం గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ రావు, మధిర ప్రధాన కార్యదర్శి %ూఖ%. నాగూర్ వలి, డి. భీమ శంకర రావు , %ూఖ% లాల్ అహ్మద్,. వీరయ్య , శ్రీరామమూర్తి, జె. సురేష్ , డి రమేష్ , ఆర్. రమేష్, తోట నరసింహారావు , కోన బాబు రావు, కె .ఆదాం, వై. శ్రీనివాసరావు, స్వర్గం శ్రీనివాసరావు, అహ్మద్ ఖాన్, వై. చిన్ని , డి. శివరామకృష్ణ, యన్. గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 ( ప్రజాపాలన ) : జిల్లా ప్రజలకు విద్యా శాఖా మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఆనందంగా జీవించాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. 2020 సంవత్సరంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నూతన సంవత్సరంలో సరైన సలహాలను పాటిస్తూ తాము ఆశించిన విషయాల్లో విజయం సాధించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. 2020 మిగిల్చిన చేదు జ్ఞాపకాలను మరిచిపోయి, 2021లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుదామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకొంటున్న నిర్ణయాల్లో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 ( ప్రజాపాలన ): మర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామంలో సోమరం బిచ్చమ్మ (69) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి మృతురాలు కుటుంబానికి పంపిన నగదును స్థానిక సర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డి గ్రామంలోని మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, శేఖర్, సాయిలు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


## ఎంపిడీవోలకు జడ్పి పనులు.. జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 ( ప్రజాపాలన ) : జిల్లా పరిషత్ నిధుల ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ బాధ్యతలను ఎంపీడీఓలకు అప్పగిస్తామని జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతామహేందర్ రెడ్డి ప్రకటించారు. 2021 కొత్త ఏడాది నుంచే బాధ్యతలను అప్పగిస్తామని ఎంపీడీఓ లకు తీపికబురు చెప్పారు. గురువారం జిల్లా పంచాయతీరాజ్ మినిస్ట్రీ యల్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర డైరీని, క్యాలెండర్ ను ఆవిష్కరించిన సునీతారెడ్డి ఎంపీడీఓ లకు సెల్ ఫోన్స్, సిమ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మండలాల అభివృద్ధిలో ఎంపిడిఒల పాత్ర చాలా కీలకం అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న జడ్పిపనుల ఎగ్జిక్యూటివ్ బాధ్యతలు ఎంపిడీవోలు చేపట్టడం వలన పనులు మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా పీఆర్ ఇంజినీర్లపై కొంత పనిభారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో పీఆర్ ఉద్యోగుల సేవలు మరువలేనివని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే పీఆర్ అధికారులకు తాను ఎప్పటికి సహాయ సహకారాలు అందజేస్తున్నాను అన్నారు. ఈ సంధర్భంగా అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు కొత్తగా ఎన్నికైన తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రీ యల్ ఉద్యోగ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం పాల్గొని ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, సీఈఓ ఉష, టీపీఆర్ఎంఈఏ గౌరవ అధ్యక్షులు నాగరాజు, ఎంపీడిఓ ల రాష్ట్ర అధ్యక్షుడు సత్తయ్య, టీపీఆర్ఎంఏ ప్రధాన కార్యదర్శి నందకుమార్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి అనంత్ రావు, జడ్పిటీసీలు మహిపాల్, మధుకర్, సుజాత, మేఘమాల, సంతోష, హరిప్రియ, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర మండల ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు...



మధిర, డిసెంబర్ 15, ప్రజాపాలన : మధిర మండలం, రాయపట్నం గ్రామంలో జింకల మురళి, మహాలక్ష్మి గార్ల కుమార్తె, చి!! త్రిసంజన, ఓనిల ఫంక్షన్ కు హాజరై చిరంజీవిని ఆశీర్వదిస్తున్న. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్ మధిర మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ,దా రా బాలరాజు మాజీ సర్పంచ్ బొమ్మకంటి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, శాసనాల శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, మధిర మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామ్ ,ఆవుల కిరణ్ ,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య ,జింకల కోటేశ్వరరావు ,మండల ఐఎన్టియుసి అధ్యక్షులు కోరం పల్లి చంటి , మైలవరపు చక్రి అంబర్ పేట రామారావు ఎస్కే జమీల్ భాష తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు

# అభివృద్ధిలో మున్సిపాలిటీ పాలకవర్గం విఫలం



మధిర డిసెంబర్ 31 : మధిర అభివృద్ధిలో మధిర మున్సిపాలిటీ పాలకవర్గం ఘోరంగా విఫలం చెందిందని కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మల్లాది వాసు విమర్శించారు. గురువారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సీనియర్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావుతో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 26 కోట్ల రూపాయలు నిధులు పాలకవర్గం ఖర్చు చేయకపోవడంతో అవి మురిగిపోయాయన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం అసమర్థత వల్లే మధిర అభివృద్ధికి వచ్చిన నిధులు తిరిగి వెళ్లిపోయినట్లు ఆయన ఆరోపించారు. మున్సిపాలిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా టిఆర్ఎస్ పెద్దలు మధిర మున్సిపాలిటీని సంవత్సరానికి 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగిందన్నారు వంద కోట్ల సంగతి దేవుడెరుగుగానీ, అభివృద్ధి పనులకు వచ్చిన 26 కోట్ల రూపాయలు ఖర్చు చేయకపోవటం టిఆర్ఎస్ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో మున్సిపాలిటీ నుండి ఇచ్చే ధ్రువపత్రాల యూజర్ చార్జీలు 5 రెట్లు పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పాలకవర్గం పెంచిన యూజర్ చార్జీలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మధిర మున్సిపాలిటీ పాలకవర్గం జిల్లా కలెక్టర్ను కలిసి మధిర అభివృద్ధికి వచ్చి తిరిగి వెళ్ళి నిధులను మళ్లీ వచ్చే విధంగా చొరవ చూపాలని ఆయన సూచించారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు.



## వ్యవసాయ బిల్లుకు వ్యతిరేకంగా అఖిలపక్ష ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 31 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు. సెంటర్ లోకేంద్ర ప్రభుత్వం. తీసుకొచ్చిన ఆ మూడు వ్యవసాయ బిల్లుని రద్దు చేయాలని చేసే అంతవరకు ఉద్యమాలు ఆగవని నేలకొండపల్లి.పొట్టిశ్రీరాములు. సెంటరులో ధర్నా, రాస్తారోకో చేసిన సి పి యం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,కాంగ్రెస్, అఖిలపక్షల ఆధ్వర్యంలో జరిగినది, ఈ కార్యక్రమంలో. సి పి యం మండలకార్యదర్శి జి నాగేశ్వరరావు కె.వి రామిరెడ్డి పి నాగేశ్వరరావు, ఎలమద్ది లెనిన్, సిపిఐ పార్టీ నాయకులు మారిశెట్టి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పి రామదాసు, కాంగ్రెస్ నాయకులు జీరిపోతుల అంజని, నేలకొండపల్లి ఎంపీటీసీ సభ్యులు బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఫెడరేషన్ 2021 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




మధిర, డిసెంబర్ 15, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2021 వ, సంవత్సరపు డైరీ,అధ్యాపకదర్శిని, క్యాలెండర్లను స్థానిక లిఎస్బిఐ చీఫ్ మేనేజర్ రామకృష్ణ మరియు మధిర మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ వినోద రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, యూటీఎఫ్ 2021 డైరీ,అధ్యాపక దర్శిని ఉద్యోగ , ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మధిర మండలంలో ఉపాధ్యాయుల సంక్షేమం,సమస్యలకోసం పోరాడుతూనే సామాజిక స్పృహ కలిగిన సంఘంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం అభినందనీయమన్నారు.

## బస్సు బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



మధిర, డిసెంబర్ 15, ప్రజాపాలన : తన స్వగ్రామం చింతకాని నుండి ఎర్రిపాలెం వాళ్ళ అమ్మ గారి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో అతను వెళ్ళి బస్సు కీ తగలడంతో తీవ్రగాయాలైన అతని పేరు తుమ్మ గోపి 21 సంవత్సరాలు తండ్రి పేరు బిక్షపతి అక్కడ ఉన్న స్థానికులు 108 అంబులెన్స్ కిసమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వెళ్లి %వఎవతీ-స్త్రవఅఎఎ ఎవసఅఎఝశ్రీ`వఎష్ట్రఅఅఎఖుఅ% గజ్జలకొండ శివ నాగేశ్వరరావు మరియు పైలెట్ చిట్టి రాజు గోపికి ప్రథమ చికిత్స చేసి అతనిని మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.


## మధిర మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి

మధిర, డిసెంబర్ 15, ప్రజాపాలన : లిఒక్కరోజు ఆనందం కోసం కేసులపాలు కావొద్దులి. 31 డిసెంబర్ రోజున యువకులు రాత్రిపూట గుంపులుగుంపులుగా రోడ్లపై తిరుగుతూ ఇతరులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే కఠినచర్యలు తప్పవు. వ్యక్తి గత స్వేచ్ఛ పేరుతో మీరు చేసే పనులు ఇతరుల స్వేచ్ఛ ను హరించరాదు. మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు వారి తండ్రిపై కేసులు నమోదు చేస్తాము. నూతన సంవత్సరం పేరుతో రోడ్ల పై తాగడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, బైక్ లపై తాగి తిరగడం వంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది...మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేసి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు తగు సూచనలు ఇచ్చి , వారిని కేసులపాలు కాకుండా చూసుకోవాలితాగి వాహనాలు నడిపితే ప్రాణాలు పోయే అవకాశం ఉంది. పండగలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి కానీ ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రాదు. ఒక్కరోజు ఆనందం కోసం కేసుల పాలు కావద్దు, ఒకసారి పోలీస్ కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగానికి, పోలీస్ వారు ఇచ్చే %ూజజ% సర్టిఫికేట్ కి మరియు పాస్ పోర్ట్ కి అనర్హులు అవుతారు. కేసుల పాలై ఇబ్బందులకు గురి కాకుండా ఎవరి ఇళ్లలో వారు కుటుంబ సభ్యులతో ఆనందంగా కొత్త సంవత్సర వేడుకలను జరుపుకోవాలని కోరుకుంటున్నాం. ఈ కొత్త సంవత్సరం మీ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ, ఎల్లపుడు మీ శ్రేయస్సు కోరుకునే.....

మీ మధిర పోలీస్



# సల్మాన్ మూవీని 230 కోట్లకు కొనేశారట!



కరోనా నేపథ్యంలో బాగా దెబ్బతిన్న రంగాల్లో సినిమా రంగం కూడా ఒకటి. దాదాపు ఏడెనిమిది నెలలు షూటింగులు నిలిచిపోవడమే కాకుండా.. థియేటర్లు మూతపడ్డాయి. ఇప్పుడిప్పుడే థియేటర్లు తెరుచుకుంటున్నా.. ప్రేక్షకులు మునుపటి మాదిరిగా ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లోనూ సల్మాన్ లేటెస్ట్ మూవీ 'రాధే'కు భారీ రేట్ ఇచ్చి కొనుగోలు చేసింది ఓ సంస్థ.వాస్తవానికి.. కొవిడ్-19 తీవ్రత తగ్గక ముందే.. కరోనా స్ట్రెయిన్ అంటూ కొత్తరకం దూసుకొస్తోంది. ఇప్పటికే బిజినెస్ దెబ్బతినడంతో ఫిల్మ్ మేకర్స్ ప్రొడక్షన్ కాస్ట్ తగ్గించుకుంటున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయి రిలీజ్ కు సిద్ధంగా ఉన్న సినిమాలను విడుదల చేసేందుకు ముందూ వెనకా ఆలోచిస్తున్నారు నిర్మాతలు. పరిస్థితులన్నీ చక్కబడి పూర్తిస్థాయిలో బిజినెస్ జరిగేందుకు మరికొన్ని నెలల సమయం పడుతుందని అందరూ అంచనా వేస్తున్నారు. కానీ.. ఇలాంటి పరిస్థితుల్లోనూ సల్మాన్ ఖాన్ 'రాధే'కు పలికిన రేటు బాలీవుడ్ ట్రేడ్ సర్కిల్స్లో సంచలనం రేపుతోంది. సల్మాన్ సొంత నిర్మాణ సంస్థలో ప్రభుదేవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని హోల్ సేల్గా అన్ని హక్కులూ కలిపి రూ.230 కోట్లకు జీ స్టూడియోస్ కొనేసినట్లు సమాచారం.అయితే.. తొలుత ఈ చిత్రాన్ని యశ్ రాజ్ ఫిలిమ్స్ ద్వారా రిలీజ్ చేయాలన్నది ప్రణాళిక. కమీషన్ బేసిస్ మీద ఆ చిత్రాన్ని యశ్ రాజ్ వాళ్లు రిలీజ్ చేసేలా ఒప్పందం కుదిరింది. కానీ.. ప్రస్తుతం దూకుడు మీదున్న జీ స్టూడియోస్.. కొత్త సినిమాల థియేట్రికల్ హక్కులతో పాటు డిజిటల్ స్ట్రీమింగ్ శాటిలైట్ హక్కుల్ని ఒకేసారి కొనేస్తోంది. ఈ కోవలోనే సల్మాన్ మూవీని కూడా భారీ రేటుకు కొనుగోలు చేసింది.తెలుగులో 'సోలో బ్రతుకే సో బెటర్' చిత్రాన్ని అలాగే సొంతం చేసుకుంది జీ సంస్థ. ఈ సినిమా విషయంలో వాళ్ల ప్లాన్ వర్కవుట్ అయ్యింది. వాళ్ల అంచనాలను మించి ఈ చిత్రం వసూళ్లు సాధించింది. దీంతో.. సల్మాన్ సినిమా కూడా వసూళ్లు సాధిస్తుందని సల్మాన్ క్రేజ్ తో ఆ మొత్తం తిరిగి వచ్చేస్తుందని ఆ సంస్థ భావించి భారీ రేటు పెట్టి కొనేసిందట. కొత్త ఏడాదిలో థియేటర్లు 100 శాతం నడవడం ఎప్పుడు మొదలవుతుందో అప్పుడు ముందుగా థియేటర్లలో రిలీజ్ చేసి ఆ తర్వాత జీ5లో సినిమాను స్ట్రీమ్ చేస్తారట. ఆ తర్వాత జీ టీవీ ఛానెల్లో సీడీ అరిగేంత వరకూ రిపీట్ చేస్తారన్నమాట. ఏదిఏమైనా.. ఈ పరిస్థితుల్లో ఇంత రేటు పెట్టి సినిమాను కొనుగోలు చేయడం గొప్ప విషయమే అంటున్నారు విశ్లేషకులు.

# 'క్రాక్' విషయంలో హీరో కంటే దర్శకుడే హైలైట్ అవుతున్నాడా..?




టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం టాప్ హీరోల సినిమాలు సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధం అవుతుండటంతో సినీ ప్రేక్షకులలో తెలియని ఉత్సాహం మొదలైందని చెప్పాలి. ఇప్పటికే పలు హీరోల సినిమాల ట్రైలర్స్ సాంగ్స్ టీజర్స్ అన్ని కూడా ప్రేక్షకులలో ఓ రేంజి అంచనాలు క్రియేట్ చేసాయి. తాజాగా ఓ సినిమా గురించి సోషల్ మీడియాలో వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. అదే మాస్ మహారాజ్ రవితేజ నటించిన క్రాక్. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహించిన ఈ సినిమా 2021 సంక్రాంతి సందర్భంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ లిరికల్ సాంగ్స్ ఫస్ట్ లుక్ అంటూ ఇలా అన్ని సినిమా పై పాజిటివ్ రెస్పాన్స్ తీసుకొచ్చాయి. అయితే విడుదల దగ్గర పడుతున్న కొద్దీ సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ చేసేసారు.అయితే క్రాక్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హీరో రవితేజ కంటే డైరెక్టర్ గోపీచంద్ మలినేని షాట్స్ ఎక్కువయ్యాయని ఇండస్ట్రీలో టాక్ నడుస్తుంది. క్రాక్ సినిమా ప్రమోషన్స్ లో అయితే చిత్రబృందం రోజుకు రెండుసార్లు మేకింగ్ షాట్స్ అంటూ ఆన్ సెట్ ఫోటోలను రిలీజ్ చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు క్రాక్ మూవీకి సంబంధించిన ప్రమోషన్స్ పబ్లిసిటీ కంటెంట్ చూస్తే హీరో హీరోయిన్స్ కంటే కూడా డైరెక్టర్ షాట్స్ విజువల్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయని గోపీచంద్ మలినేని పై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు. దీనికి సంబంధించి నెట్టింట ఫన్నీ జోక్స్ పేలుతున్నాయి. మరి ఎన్నడూ లేనిది హీరో కంటే డైరెక్టర్ అంతటా కనిపిస్తుంటే ఇంకేం చేయాలంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇక ఈ సినిమాలో శృతిహాసన్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్ర ట్రైలర్ జనవరి 1న విడుదల కానున్న సంగతి తెలిసిందే.

# సల సలా కాగడంలో శర్మాగాళ్ తర్వాతే

ఇండియా కరోనాతో మరుగుతుంటే నువ్వేమిటి అలా విహార యాత్రలకు బయల్దేరుతున్నావ్? అంటూ ఒకటే విరుచుకుపడుతున్నారు ఒక సెక్షన్ అభిమానులు. అయినా శర్మా గాళ్ నేహా శర్మ డేర్ గురించి ఇప్పుడే చెప్పాల్సిందేమీ లేదు. బికినీ బీచ్ సెలబ్రేషన్.. మంచు కొండల సెలబ్రేషన్ అంటే పడి చచ్చే ఈ అమ్మడిని ఆపడం ఎవరితరం?పైగా నూతన సంవత్సరంలో అడుగు పెట్టే వేళ ఆ ఆనందానికి అడ్డూ ఆపూ ఉంటుందా? లైఫ్ ఉన్నది ఒక్కటే.. దానిని ఎంజాయ్ చేయ్ సోదరా! అని లిరిసిస్టులు నెత్తి నోరు కొట్టుకునేది ఎందుకని? అందుకే చాలా మంది మాల్దీవులకు గోవా బీచ్ లకు పయనమవుతుంటే నేహా మాత్రం డిఫరెంటుగా ఇలా మంచు కొండల్లోకి వెళ్లిపోయింది.అక్కడ ఒంటరిగా ఇలా సెలబ్రేషన్ ని ప్లాన్ చేసింది. మంచు కొండల్లో చిన్నపాటి గడ్డి పరకలపైనా ఆ మంచు బిందువుల్ని ఆస్వాధించడమెలానో తనకు మాత్రమే తెలుసు. అన్నట్టు ఈ విజిట్ నుంచి వేడెక్కించే ఫోటోల్ని వీడియోల్ని షేర్ చేస్తుంటే సన్నిహితుల స్పందనా అంతే వేడెక్కించేస్తోంది.నేహా క్యూట్ .. జార్జియస్.. యూనిక్.. బ్యూటిఫుల్.. నైస్ అంటూ తెగ పొగిడేస్తున్నారు .. ఈమోజీల్ని షేర్ చేస్తున్నారు. సన్ లైట్ ఎఫెక్ట్ లో నేహా అందాలు మిరుమిట్లు గొలుపుతున్నాయి అంటూ కొందరు పొగిడేశారు. స్మైలీఫేస్ హార్ట్ స్ట్రక్ స్టార్ హార్ట్ సేడ్ ఐస్ అంటూ ఈమోజీల్ని షేర్ చేస్తున్నారు. తానాజీ లాంటి హిస్టారికల్ మూవీలో కథానాయికగా నటించిన నేహాశర్మ ప్రస్తుతం పలు క్రేజీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.



# జెర్సీ దర్శకుడు పాన్ ఇండియా రేంజుకు..!

జెర్సీ చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న డెబ్యూ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ప్రస్తుతం ఇదే సినిమాని బాలీవుడ్ లో షాహిద్ హీరోగా రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు నిర్మాతల ప్రోత్సాహంతోనే అతడు బాలీవుడ్ కి వెళుతున్నాడు. అక్కడా హిట్ కొడతాననే ధీమాతో ఈ యువదర్శకుడు ఎంతో కేర్ ఫుల్ గా ప్రాజెక్టును డిజైన్ చేసి ముందుకెళ్లాడు. అంతేకాదు.. గౌతమ్ తిన్ననూరి తదుపరి లైన్ చూస్తుంటే అతడి స్థాయి అమాంతం ఒక్కసారిగా స్కైని టచ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. నిజానికి జెర్సీ రిలీజైనప్పుడు బాక్సాఫీస్ ఫలితం విషయంపై కొన్ని విమర్శలు చెలరేగినా అందుకు భిన్నంగా అతడిలోని సునిశిత శైలిని మెచ్చి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పిలిచి మరీ అవకాశం ఇచ్చారు. అప్పట్లోనే గౌతమ్ తిన్ననూరి వినిపించిన లైన్ కి ఓకే చెప్పారు.ప్రస్తుతం బాలీవుడ్ రీమేక్ ని పూర్తి చేస్తూనే దీనిపై గౌతమ్ వర్క్ చేస్తున్నారు. ఇది కచ్చితంగా పాన్ ఇండియా రేంజ్ కాన్సెప్ట్ అన్న గుసగుసా తాజాగా వినిపిస్తోంది. నిజానికి నవతరం దర్శకుల ఆలోచనలే వేరే లెవల్లో ఉంటున్నాయి. అవకాశం ఇస్తే యూనివర్శల్ కాన్సెప్టులతో మిరాకిల్స్ చేసే సత్తా ఉందని నిరూపించేందుకు సర్వసన్నాహకాల్లో ఉంటున్నారు. టెక్నికల్ గానూ అద్భుత విజ్ఞానంతో ఈ రంగంలోకి వస్తున్న నేటి తరం ఎలాంటి సినిమాలు చేసేందుకైనా సంసిద్ధంగనే ఉండడం ఆశ్చర్యం కలిగించేదే. ప్రస్తుతం తెరకెక్కిస్తున్న జెర్సీ సినిమాతో బాలీవుడ్ వర్గాల్లోనూ అతడు హాట్ టాపిక్ గా మారుతున్నాడు. అర్జున్ రెడ్డి దర్శకుడు సందీప్ వంగా తరహాలోనే గౌతమ్ కూడా మిరాకిల్ చేస్తే కచ్చితంగా అతడు అతి పెద్ద హిందీ మార్కెట్ తో పాన్ ఇండియా రేంజు దర్శకుల జాబితాలో చేరతాడు. అటుపై చరణ్ అతడితో చేయబోయేది పాన్ ఇండియా రేంజు మూవీనే అవుతుందన్న అంచనా ఏర్పడింది. ఇటు చరణ్ ఆర్.ఆర్.ఆర్ తో హిందీ మార్కెట్ ని పెద్ద రేంజులో టచ్ చేయబోతున్నాడు కాబట్టి అది అన్ని విధాలా కలిసొస్తుంది. క్యాలిక్యులేషన్స్ అన్నీ వర్కవుటై మిరాకిల్స్ జరిగితే కచ్చితంగా మన తెలుగు యువ దర్శకులు మరో లెవల్ ని టచ్ చేస్తారనడంలో సందేహమేం లేదు.





## నిజ జీవిత ఘటనల ఆధారంగా వస్తున్న "నల్లమల"

ఏ ఇండస్ట్రీలో అయినా సరే కొన్ని కథలు తెరకెక్కించాలంటే గట్స్ కావాలి. అలాంటి గట్స్ తోనే రూపొందుతోన్న సినిమా 'నల్లమల'.ఇప్పటికే సేవ్ నల్లమల అనే నినాదంతో ఎంతోమంది అభ్యుదయ వాదులు, అటవీ సంరక్షులు ఎన్నో పోరాటాలు నిరసనలు చేస్తున్నారు. అసలు నల్లమలకు ఏమైంది. ఆ అడవిని ధ్వంసం చేయాలని చూస్తున్నది ఎవరు.. వంటి విషయాలను చర్చిస్తూ.. అలాంటి అంశాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన ఓ గొప్ప వీరుని కథే ఈ 'నల్లమల'.నల్లమల నేపథ్యంలో రకరకాల పాయింట్స్ చుట్టూ ఇప్పటి వరకూ ఎన్నో సినిమాలు వచ్చాయి. కానీ వాటికి భిన్నంగా ఆ అడవిచుట్టూ జరిగిన ఎన్నో చీకటి కోణాలను, సామాన్య జనానికి తెలియని అవినీతి ఒప్పందాలను ఆవిష్కరిస్తూ సాగే కథ ఇది. ఇలాంటి చీకటి ఒప్పందాలకు వ్యతిరేకంగా తన భవిష్యత్ తరాల కోసం పోరాటం సాగించిన ఒక వీరుడు ఎదుర్కొన్న సమస్యలు, వాటిని అతనెలా పరిష్కరించాడు అంటూ పూర్తిగా వాస్తవ సంఘటనల నేపథ్యంలో సాగే సినిమాగా వస్తోంది ఇది వస్తుంది.వాస్తవ సంఘటనలే అయినా లవ్, ఎమోషన్ తో పాటు ఎంటర్టైన్మెంట్ కు కూడా ఎక్కడా ఇబ్బంది లేకుండా తెరకెక్కుతోందీ చిత్రం.కథే ప్రధాన బలంగా వస్తోన్న నల్లమల చిత్రం లో టాలెంటెడ్ నటుడు అమిత్ తివారీ హీరోగా నటించగా, భానుశ్రీ హీరోయిన్ గా నటించింది. అలాగే కీలక నటులు నాజర్, తనికెళ్ల భరణి, అజయ్ ఘోష్, కాలకేయ ప్రభాకర్, ఛత్రపతి శేఖర్ లు సహా ఛలాకీ చంటి, ముక్కు అవినాశ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.అలాగే సాంకేతిక వర్గం కూడా అత్యున్నత ప్రమాణాలతో వస్తుంది ఎడిటర్ : శివ సర్వాణి, ఫైట్స్ : నబా, విఎఫ్ఎక్స్ : విజయ్ రాజ్, ఆర్ట్ : యాదగిరి, పి.ఆర్.వో : దుద్ది శ్రీను, సినిమాటోగ్రఫీ : వేణు మురళి, సంగీతం, పాటలు : పి.ఆర్,నిర్మాతగా : ఆర్.ఎమ్ లు వ్యవహరిస్తున్నారు.

# 'బాలయ్య - బోయపాటి'ల బడ్జెట్ దాటిపోతుందా..??





నటసింహం బాలకృష్ణ నుండి లెజెండ్ సినిమా తర్వాత ఆ రేంజి బ్లాక్ బస్టర్ మళ్లీ రాలేదని చెప్పాలి. వరుస ఫ్లాప్ లతో అభిమానులను నిరాశపరుస్తునే వచ్చాడు. లెజెండ్ తర్వాత విడుదలైన డిక్టేటర్ లయన్ పైసావసుల్ ఎన్టీఆర్ కథానాయకుడు మహానాయకుడు రూలర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమయ్యాయి. ఇక ప్రస్తుతం బాలయ్య బోయపాటి శ్రీను దర్శకత్వంలో మూడో సినిమా చేస్తున్నాడు. గతంలో వీరి కాంబినేషన్లో వచ్చిన సింహా లెజెండ్ సినిమాలు ఎలాంటి రికార్డులు క్రియేట్ చేసాయో తెలిసిందే. మళ్లీ అదే కాంబినేషన్ అనేసరికి నందమూరి అభిమానులలో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ సినిమాలో బాలయ్య రెండు విభిన్నమైన పాత్రలలో కనిపించనున్నట్టు తెలుస్తోంది. ఇదివరకే విడుదల చేసిన ఫస్ట్ లుక్ టీజర్ కి రెస్పాన్స్ అదిరిపోయింది.సింహ లెజెండ్ సినిమాల్లాగే ఈ సినిమాలో కూడా బాలయ్య క్యారెక్టర్ పవర్ ఫుల్ గా ఉండబోతుందని టీజర్ తో అర్థమైంది. ఇదిలా ఉండగా కరోనా బ్రేక్ తర్వాత కూడా బాలయ్య - బోయపాటిల సినిమా ఖర్చు అమాంతం పెరిగిపోతుందని ట్రేడ్ వర్గాల టాక్. ప్రస్తుత కరోనా నేపథ్యంలో బోయపాటి అస్సలు తగ్గడం లేదట. ఇప్పటికే పది రోజుల ఫైట్ షూట్ కోసం ఏకంగా రెండున్నర కోట్లు ఖర్చయినట్లు సమాచారం. అంతేగాక సినిమాలో మెయిన్ విలన్ గా సోనూసూద్ అనుకుంటే.. ఆయన ఐదు కోట్లు డిమాండ్ చేసినట్లు తెలుస్తుంది. అందుకని బడ్జెట్ అంచనాలు దాటిపోతుందని నిర్మాత.. బాలయ్య బోయపాటిలను కన్విన్స్ చేసే పనిలో పడ్డారని ఇండస్ట్రీ టాక్. ఇక పక్కా మాస్ కమర్షియల్ అంశాలతో పాటు రాజకీయ నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ సినిమాలో పూర్ణ కలెక్టర్ గా నటిస్తుండగా.. హీరో శ్రీకాంత్ విలన్ పాత్ర చేస్తున్నాడట. ఇక ఈ సినిమాను మిర్యాల రవీందర్ రెడ్డి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. బిబి3 టీజర్ చూసాక ఖచ్చితంగా సింహ లెజెండ్ లను మించిన హిట్ కొడతారని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. చూడాలి మరి బోయపాటి బృందం ఏం చేయనుందో..!!

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989